## సిఎం పర్యటనపై సమీక్ష



**గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త** గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సీఎం ఏర్పాట్లపై అధికారులు, నాయకులతో జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు సమీక్ష సమావేశం నిర్వహించారు. **జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ** జూలై ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయుటకు గూడూరు నియోజకవర్గానికి సీఎం రానున్నడంతో ఏర్పాట్లపై అధికారులకు పలు, సూచనలు సలహాలను అందచేశారు. సభ స్థలం ఏర్పాటు కోసం చిల్లకూరు మండలంలోని పునపవారిపాలెం, గూడూరు జడ్పీ హైస్కూల్, మరో ప్రదేశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి నాగరాజ కుమారి, ఆర్డీవో అరుణ్ కుమారి, తహసీల్దార్‌లు ఆర్‌వి ప్రసాద్, గోపినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## ఎట్టకేలకు మిస్సయిన మెకనైజడ్ బోటు స్వాధీనం



**బిట్రగుంట జూన్ 25 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని తీర ప్రాంతంలో ఇటీవల సముద్రంలో చేపల వేటకు వచ్చిన రెండు తమిళనాడు బోట్లను ఎట్టకేలకు మెరైన్ పోలీస్బిట్రగుంట పోలీస్ లు, విభాగం స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో తరచూ ఇతర రాష్ట్రాలకు చెందిన బోట్లు అక్రమంగా చొచ్చుకొని సముద్రంలో వేటకు వచ్చి ఆంధ్ర ప్రాంతానికి చెందిన మత్స్య సంపదను కొల్లగొట్టడం తెలిసిందే. అందులో భాగంగా ఇటీవల చెన్నైకి చెందిన రెండు బోట్లు మిస్ అవ్వడం కాగా అందులో ఒకటి స్వాధీనపరచుకోగా మరొకటి గురువారం స్వాధీనం చేసుకొని జువ్వలదిన్నె హార్బర్ లో బద్రపరిచారు. ఈ ఘటనపై బిట్రగుంట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సీమ లిఫ్ట్ కోసం ప్రాణాలర్పిస్తాం కాకాణి

- రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపివేత జిల్లాకు నష్టం - సోమశిల సందర్శనలో వైఎస్ఆర్‌సిపి నాయకులు. - ప్రాజెక్ట్ పునఃప్రారంభానికి ఉద్యమం కొనసాగిస్తాం





**అనంతసాగరం, జూన్ 25, ప్రభాతవార్త :** రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను నిలిపివేయడం వలన నెల్లూరుజిల్లాకు దీర్ఘకాలికంగా నష్టం జరుగుతుందని , ప్రాజెక్ట్‌ను తిరిగి ప్రారంభించే వరకు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ సాధనలో భాగంగా గురువారం వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షుడు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, నెల్లూరు రూరల్ ఇన్‌చార్జ్ ఆనం జయకుమార్‌రెడ్డి, కావలి ఇన్‌చార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వెంకటగిరి ఇన్‌చార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, సూళ్ళూరుపేట ఇన్‌చార్జ్ కిలివేటి సంజీవయ్య తదితరులతో కలిసి సోమశిల జలాశయాన్ని సందర్శించారు.

**కాకాణి మాట్లాడుతూ** రాయలసీమ, నెల్లూరు జిల్లా రైతాంగ ప్రయోజనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్రానికి తాకట్టు పెట్టారు. సోమశిల ప్రాజెక్టును సందర్శిస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏంటి? శాంతిభద్రతల సమస్య ఎలా తలెత్తుతుంది?. చంద్రబాబు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చీకటి ఒప్పందం కుదుర్చుకుని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ (ఎత్తిపోతల) పథకానికి చరమగీతం పాడారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీడీపీ నేతలు కనీసం ఖండించకపోవడం దారుణం. గత వైఎస్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ రైతాంగ ప్రయోజనాల కోసం జగన్మోహన్ రెడ్డి శతవిధాల కృషి చేశారు. రాయలసీమ ఎత్తిపోతల ద్వారా మన జిల్లాకు కూడా సోమశిల, కండలేరుకు నీటిని తరలించి నెల్లూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలని జగన్ నిర్ణయించారు,కానీ కూటమి ప్రభుత్వం ఆ పనులను పూర్తిగా అటకెక్కించింది. చంద్రబాబు నిర్ణయాల వల్ల జిల్లా రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, పాలకుల రహస్య ఒప్పందాలను ప్రజల ముందు ఉంచుతామనే భయంతోనే మా గొంతు నొక్కేందుకు పోలీసులు, అడుగడుగునా అడ్డుకుంటున్నారు. ఇలాంటి అప్రజాస్వామిక ఆంక్షలకు భయపడే ప్రసక్తే లేదు, చంద్రబాబు చీకటి ఒప్పందాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై చాలా మందికి, ముఖ్యంగా రైతాంగానికి పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అనేక అనుమానాలు ఉన్నాయి. ఆ నీటిలో ఒకటి తెలుగుగంగకు, మరొకటి శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ నుండి వచ్చే రైట్ బ్రాంచ్ కెనాల్‌కు వెళ్లేవి. మహానేత రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు, చంద్రబాబు హయాంలో ఏ రోజైనా సోమశిల జలాశయంలో 36 టీఎంసీలకు మించి నీళ్లు పెట్టినటువంటి సందర్భం ఉందా? దానికి సమాధానం చెప్పండి. మేమేదో నీళ్లు తెచ్చాం, ఆయకట్టు పెంచాం, అందరికీ ఇచ్చాం, అన్ని ప్రాంతాలకు పంచాం అని కూటమి నాయకులు ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటున్నారు. 2004లో రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11 వేల క్యూసెక్కుల నుండి 44 వేల క్యూసెక్కులకు ఏ విధంగా పెంచారో, అదే విధంగా ఆలోచన చేసి సోమశిలలో నీళ్లు నిలుపుకోవడానికి ఆలోచన చేశారు.

❖ ఈరోజు ఎవరు ఎన్ని మాట్లాడుకున్నా సరే, సోమశిల ప్రాజెక్టు పరిధిలో ఏ అభివృద్ధి జరిగినా అది వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో, ఆ తర్వాత జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే జరిగింది. రాజశేఖర రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని స్థానిక రైతులు ఇప్పటికీ గుర్తుచేసుకుంటారు. మన దగ్గర ఉన్నటువంటి కండలేరు హైలెవెల్ కెనాల్ వచ్చింది ఆయన వల్లేనని రైతులు చెప్తారు. రాజశేఖర రెడ్డి పుణ్యమా అని ఇక్కడ పంటలు పండుతున్నాయి. ఆయన ఏ లోకంలో ఉన్నా సరే.. మేము తినే ప్రతి గింజ మీద రాజశేఖర రెడ్డి పేరు ఉంటుంది,మా మనసుల్లో ఆయన నిలిచిపోయారు అని రైతులు ఎంతో భావోద్వేగంతో చెప్పారు. గతంలో నెల్లూరు జిల్లాకు సంబంధించి నీళ్లు సరిపోతాయో లేదో, వర్షాలు వస్తాయో రావో తెలియక రైతులు ఆందోళనతోనే పంటలు వేసేవాళ్లు. వరి పంటకు సంబంధించి చివరి మూడు, నాలుగు తడులకు నీళ్లు లేక పంటను పశువులకు వదిలేసిన పరిస్థితులు ఉన్నాయి. అందుకే జగన్ మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తీసుకొచ్చారు. ఇది రైతులకు ఒక ఇన్సూరెన్స్ పథకం లాంటిది" అని అభివర్ణించారు. దీని అర్థం ఏమిటంటే.. ఎక్కడైనా సరే మనకు నీటి కొరత ఏర్పడి, చివరి రెండు మూడు తడులకు నీరందక పంట ఎండిపోయే పరిస్థితి వస్తే, ఒక్క రోజు మనం (లిఫ్ట్ ద్వారా) నీటిని కొట్టుకుంటే దాదాపు 3 లక్షల ఎకరాలకు చివరి తడులు అందుతాయి. తద్వారా ప్రతి రైతు, ప్రతి పంటను, ప్రతి సెంట్ భూమిని పండించుకునే అవకాశం కలుగుతుంది. అందుకే జగన్ మోహన్ రెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఏమీ ఆశించకుండా కేవలం రైతాంగ ప్రయోజనాల కోసం ఉద్యమించాలనే ఒకే ఒక్క లక్ష్యంతో, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈరోజు మనం ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ఎండను సైతం లెక్కచేయకుండా ఇక్కడికి వచ్చిన రైతులకు, ప్రజలకు వైఎస్ఆర్సిపి నాయకులకు పేరుపేరునా చేతులు జోడించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నా.

**మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కృష్ణా జలాలను సోమశిలకు తరలిస్తే ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలతోపాటు జిల్లాలోని కావలి, వెంకటగిరి తదితర ప్రాంతాలకు సమృద్ధిగా సాగునీరు అందే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా నెల్లూరు జిల్లా, ఆత్మకూరు, మర్రిపాడు, ఉదయగిరి పరిసర మెట్ట ప్రాంతాలకు సాగు, తాగునీటి భరోసా లభిస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో భారీగా నిధులు వెచ్చించి పనులను ముందుకు తీసుకెళ్ళారని, ప్రస్తుతం వాటిని నిలిపివేయడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్నారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ముందుచూపుతో నీటిప్రాజెక్టులను పూర్తిచేయాలని సూచించారు. శ్రీశైలం నుంచి నీటిని సమర్ధంగా వినియోగించి సోమశిలకు తరలించే విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే స్వరాలను అణచివేయడం సరికాదని, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాటాల్డే హక్కు ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి మరింత బలంగా ఉద్యమాన్ని కొనసాగించి నెల్లూరు జిల్లాకు న్యాయం జరిగేవరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు.

❖ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్నారని, వైఎస్ఆర్‌సిపి ప్రశ్నించి ఆపకుంటే రాబోయే తరానికి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రవేటీకరణ దగ్గరనుండి ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేపట్టే పనులపై వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో పోరాటాలు కొనసాగిస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని లేకఉండా ప్రజలకు ఉపయోగపడాల్సినవన్నీ ప్రవేటీకరణ జరిగేవన్నారు. రాయలసమీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ సాధన ప్రజల మద్దతుతోనే ఈ పోరాటం ముందుకు సాగుతుంది. నెల్లూరు జిల్లాకు న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పరిశీలకులకు పేర్నాటి కోటేశ్వరరెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైసిపి యువ నాయకులు నోటి వినయ్‌కుమార్, ఎంపిపి పెయ్యల సంపూర్ణ, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, ఎద్దుల శ్రీనివాసులురెడ్డి, మండల , నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగకు సర్వం సిద్ధం

- నేటి నుంచి ఐదు రోజులపాటు రొట్టెల పండుగ
- కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి కదిలి వస్తున్న భక్తజనం - భక్తులతో కళకళలాడుతున్న దర్గా ప్రాంగణం
- 27న గంధ మహోత్సవం
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- భక్తులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు
- విరివిగా మరుగుదొడ్లు ఏర్పాటు
- 6 వేల మందికి పైగా సిబ్బందితో పరిశుభ్రతకు పెద్దపీట
- 7 జోన్లుగా దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు
- 1600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- స్వర్ణాల చెరువులో గజ ఈతగాళ్లు, బోట్లతో గస్తీ
- సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా
- 12 పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు
- ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ, జెసి, మున్సిపల్ కమిషనర్



**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త – కలెక్టరేట్** మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 30 వరకు ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 26వ తేదీ సంధల్ మాల్, 27న గంధ మహోత్సవం, 28న రొట్టెల పండుగ, 29న తహలీల్ ఫాతేహా, 30న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎస్పీ అజిత వేజెండ్ల, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కార్పొరేషన్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు.

**6000 మంది పారిశుద్ధ్య సిబ్బంది కేటాయింపు..** రొట్టెల పండుగలో అత్యంత కీలకమైన పారిశుధ్యానికి పెద్ద పీట వేస్తూ దాదాపు 6 వేల మంది సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా కేటాయించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో ఎటువంటి చెత్త కాగితం కనపడకుండా వెంటవెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు దర్గా ప్రాంతంలో, పార్కింగ్ ప్రదేశాల్లో మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించారు. భక్తుల సౌకర్యార్థం స్నానపు గదులను, వాటర్ షవర్‌లను, మరుగుదొడ్లను అధికంగా ఏర్పాటు చేశారు. ఏర్పాట్లు మున్సిపల్ కమిషనర్ నందన్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**భక్తుల భద్రతే మాకు ముఖ్యం అంటున్న పోలీస్ శాఖ..** లక్షలాది భక్తులు విచ్చేసే రొట్టెల పండుగలో భద్రతకు ప్రాధాన్యతనిచ్చి పోలీస్ శాఖ జిల్లా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. పక్క జిల్లాల నుంచి సిబ్బందిని డిప్యూట్ చేసుకొని, సీసీ, డ్రోన్ కెమెరాల డేగ కళ్ళతో అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. 1600 పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు. దర్గా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాల్లో సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దర్గా ప్రాంతమంతా పోలీస్ కనుసన్నల్లో ఉండే ఏర్పాటు చేశారు.

**విద్యుత్ అంతరాయం లేకుండా పది ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు..** బారాషహీద్ దర్గా పరిసర ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగొందేందుకు నిరంతర విద్యుత్తును అందిస్తామని, ఇందుకుగాను 10 ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశామని ఎస్ ఈ రాఘవేంద్రన్ తెలిపారు. సిబ్బందితో షిఫ్ట్‌ల వారీగా నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే దర్గా ప్రాంతంలో ఏర్పాటుచేసిన షాపుల వారు తప్పనిసరిగా విద్యుత్ ఎర్త్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**45 మంది గజ ఈతగాళ్ళతో నిరంతరం గస్తీ..** భక్తులు పుణ్య స్నానమాచరించే స్వర్ణాల చెరువు లో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా మత్స్యశాఖ అన్ని చర్యలు తీసుకుంది. 15 బోట్లతో షిఫ్ట్ కు 15 మంది చొప్పున గజ ఈతగాళ్ళతో 3 షిఫ్టుల్లో మొత్తం 45 మందిని నియమించారు. భక్తులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మత్స్యశాఖ జేడీ చాంద్ భాషా ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాటు చేశారు.

**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ..** జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల నుంచి 125 మంది అగ్నిమాపక సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. నాలుగు అగ్నిమాపక యంత్రాలు, రెండు రెస్క్యూ బోటులు, ఒక మిస్ట్ బుల్లెట్, ప్రత్యేక టీమ్ తో 40 మంటలను ఆర్పే మిషన్లను ఏర్పాటు చేశారు. ఘాట్ వద్ద ఎప్పటికప్పుడు నీటిని శుభ్రపరిచేందుకు 10 క్లీనింగ్ పంప్స్ ను ఏర్పాటు చేశారు.

**వైద్య సాయం అంతా ఉచితం అంటున్న వైద్య ఆరోగ్య శాఖ..** జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ విభాగం నుండి మెడికల్ క్యాంపు, ప్రవేటు మెడికల్ క్యాంపులు, అంబులెన్సులను సిద్ధం చేశారు. ఇందులో డాక్టర్లతో పాటు వైద్య సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటారు.

**విస్తృత ప్రచారానికి సమాచార శాఖ సిద్ధం..** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రొట్టెల పండుగ విశేషాలను ఫోటోలు, వీడియోలు, వార్త కథనాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు పిఆర్ టీములు సిద్ధమయ్యాయి. అదేవిధంగా దర్గా ప్రాంతం, ఇతర పార్కింగ్ ప్రదేశాల్లో పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసి భక్తులకు వివిధ రకాల సమాచారాన్ని అందించేందుకు ఏర్పాటు చేశారు. మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం ప్రత్యేకంగా మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేశారు.

## ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని విద్యార్థులకు పిలుపు



**ఆత్మకూరు ,జూన్25,ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు, సురక్షితమైన విద్యా వాతావరణమే లక్ష్యంగా యాంటీ ర్యాగింగ్ అవగాహన పోస్టర్‌ను నెల్లూరులోని మేకపాటి నివాసంలో గురువారం ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా విద్యాసంస్థల్లో ర్యాగింగ్ వంటి అనారోగ్యకరమైన సంస్కృతికి యువత దూరంగా ఉండాలని సూచించారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నేలటూరి మల్లిఖార్జునరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ విద్యార్థి యువజన నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మధ్య స్నేహం, పరస్పర గౌరవం పెరగాలని సీనియార్టీ పేరుతో ఎలాంటి వేధింపులకు పాల్పడకూడదని తెలిపారు. ర్యాగింగ్ సరదాకాదని, అది ఒకరి జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే చర్యగా మారే ప్రమాదం ఉందన్నారు. అలాగే ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని విద్యార్థుల భవిష్యత్తుపైన ప్రభావం పడే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. కాలేజీల్లో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడేందుకు ప్రతి విద్యార్థి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం యాంటి ర్యాగింగ్ దిశగా కృషి చేయాలన్నారు. విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మేకపాటి విక్రమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల్లూరు బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు
## అన్ని ఏర్పాట్లు పూర్తి



**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త – కలెక్టరేట్** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా కుల మాత బేధాలకు అతీతంగా నిర్వహించే, బారాషాహీద్ రొట్టెల పండుగ జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి దేశ నలుమూలల నుండి వచ్చే భక్తుల కోసం, ఎక్కడ ఎటువంటి అసౌకర్యాలు గురి కాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రొట్టెల పండగ జూన్ 26 నుంచి జూన్ 30 వరకు 5 రోజుల పాటు నిర్వహిస్తారు. జూన్ 28 ప్రధాన రోజు రొట్టెల మార్పిడి ఉత్సవం, జూన్ 26 చందల్మోలి, 27న గంధ మహోత్సవం, భక్తులు 14 లక్షల నుంచి 30 లక్షల మంది వరకు వస్తారని అధికారుల అంచనా. భద్రత చర్యల్లో భాగంగా సిసిటివి, డ్రోన్ నిఘా, కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రత్యేక పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేసారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, శానిటేషన్, ఘాట్ల వద్ద ఈతగాళ్ల ఏర్పాటు చేసారు. దర్గా అభివృద్ధికి దిలీ చంద్రబాబు 5 కోట్లు మంజూరు చేశారు. స్వర్ణాల చెరువు వద్ద కోర్కెల రొట్టెల మార్పిడి ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం కోసం భక్తులు రొట్టెలు మార్చుకునే ఆనవాయితీగా కొనసాగుతుంది. దీంతో జిల్లాలో పండుగ వాతావరణం ఐదు రోజులపాటు నెలకొనుంది.

## బిల్లులు రాక,
## బ్రిడ్జి ముందుకు సాగక

4 నెలలుగా స్లాబ్‌కు నోచుకోని మలిదేవి బ్రిడ్జి



**బుచ్చి జూన్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని మలిదేవి పైన కోటి 90 లక్షల రూపాయాలతో బ్రిడ్జి మంజూరు అయింది. సుమారు 4 నెలల నుండి బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. అయితే బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. కారణం ఆరా తీస్తే కాంట్రాక్టర్‌కి బిల్లులు కాలేదని తెలిసింది. ప్రభుత్వం పనులు మంజూరు చేయడం వరకు సంతోషమే,పాత బ్రిడ్జి స్దానంలో కొత్త బ్రిడ్జి రావడం బుచ్చిరెడ్డిపాళెం ప్రజలు ఎంతో సంతోషించారు.కాని బ్రిడ్జి పనులు బిల్లులు కాక నత్తనడకన నడుస్తుండడంతో ఇంక ఎంతకాలం పడుతోందనిని ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.

## కూటమి పాలనలో అభివృద్ధి సంక్షేమమే ప్రధాన ధ్యేయం

1000 కూట్లతో అభివృద్ధి పనులు పై పవర్ ప్రజెంటేషన్
సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి





**వెంకటాచలం జూన్ 25 వార్త** కూటమి పాలల్లో అభివృద్ధి సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపేట వేయడం జరిగిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. చెముడు గుంట వద్ద ఉన్న సీడ్స్ కళ్యాణ మండపంలో విజయోత్సవ సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు , నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, టిటిడి బోర్డు సభ్యురాలు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి ్మ, జిల్లా భాజపా అధ్యక్షులు వంశీధర్ రెడ్డితో కలిసి విజయోత్సవ సభా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో రెండేళ్ల కూటమి పాలనలో 1000 కోట్లతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని శాఖల వారీగా పవర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. విద్య వైద్యము ఇరిగేషన్ వ్యవసాయానికి అత్యంత ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందని రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయి అన్నారు. గత ప్రభుత్వంలో వ్యవస్థలు అన్ని పూర్తిగా మూతపడ్డాయని కేవలం కమిషన్ కోసమే నాయకులు పని చేశారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు అసత్య ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. యూస్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాలు సభ ప్రాంగణంలో ఆకర్షణగా నిలిచాయి. బీద మస్తాన్ రావు మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమానికి పెద్దపేట వేసి నియోజకవర్గంలోనే ఎస్సీ ఎస్టీల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి అందరికీ ఆధార్ కార్డులు మంజూరు చేసి రాష్ట్ర చరిత్రలో నిలిచారన్నారు.

## పేద విద్యార్థులకు వరం డ్రీమ్ ఇండియా ఫౌండేషన్



**గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న డ్రీమ్ ఇండియా ఫౌం డేషన్ కార్యాలయంలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించారు. అనంత రం వారి తల్లిదండ్రులతో ఫౌండేషన్ కమిటీ సభ్యు లు ఆర్థిక స్థితిగతుల గురించి అడిగి తెలుసు కున్నారు. 36 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షల్లో పాలొ న్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే ఉద్దేశంతో 17 సంవత్సరాల క్రిందట డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి బాగా చదువుకునే పిల్లలను ఎంపిక చేసి వారు పదో తరగతి వరకు ఫౌం డేషన్ ఆర్థిక సహకారంతో చదివించడం జరుగుతుందని ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ వరకు పొడిగిం చామని తెలిపారు. అనేక మంది పేద విద్యార్థులు ఫౌండేషన్ ద్వారా చదువుకొని పలు ఉద్యోగాల్లో ఉన్నారని ఈ రోజు 12 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని వారికి ఇంటర్మీడియట్ వరకు చదివిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దశరథరామిరెడ్డి, బాలకృష్ణ రాజు, నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల సమస్యల కొరకు కృషి చేస్తున్న వ్యక్తి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త :** గూడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో గూడూరు జనసేన పార్టీ నాయకులు ముని గిరీష్, చంద్రనీల్, నయీమ్, ఇంద్ర వర్ధన్ కుమార్ తదితరులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జాతీయ భావాలు కలిగి, దేశం పట్ల భక్తి, రాష్ట్ర ప్రజల మీద మమకారం, బడుగు బలహీన వర్గాల సమస్యల కొరకు కృషి చేస్తున్న వ్యక్తి అని, ఆయనకు కులాన్ని ఆపాదించవద్దని కోరారు. ఈ రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ ఆయన తీసుకున్న శాఖలలో అద్భుతంగా పనిచేస్తున్నారని, పవన్ కళ్యాణ్‌కు దూరం చేయాలని వైసిపి పార్టీ పనిచేస్తుందని, కానీ, పవన్ కళ్యాణ్‌ని ప్రేమించేది కేవలం కాపులు మాత్రమే కాదని బీసీలు ఎస్సీలు, ఎస్టీలు మైనారిటీలు అందరూ ప్రేమించే వ్యక్తి పవన్ కళ్యాణ్‌ని, ఒక కాపు కులానికి చెందిన 23 కేసుల్లో ముద్దాయిగా ఉన్న ఒక రౌడీ షీటర్‌ని వెనకేసుకుని వస్తూ, పవన్ కళ్యాణ్‌ని టార్గెట్ చేస్తూ మాట్లాడడం చాలా దుర్మార్గమైన చర్య అని, అసలు ఆ ముద్దాయికి పవన్ కళ్యాణ్‌కి ఏమిటి సంబంధం అని, తప్పు ఎవరు చేసినా పవన్ కళ్యాణ్ క్షమించరని, ఒకవేళ సాయి కృష్ణ విషయంలో తప్పు జరిగి ఉంటే చట్టం తన పని తాను చేసుకోపోతుందని, సీఐను సస్పెండ్ చేశారని, ముఖ్యమంత్రి వెంటనే సిట్ ఏర్పాటు చేశారని, ఆ సిట్ తెలుస్తుందని అన్నారు. కాపు కులానికి చెందిన వైసిపి నాయకులు అంబటి రాంబాబు, పేర్ని నాని రోజు మీడియాలో కొచ్చి ఒక క్రిమినల్‌ని వెనకేసుకొస్తున్నారని, గత ప్రభుత్వంలో ఒక దళిత డాక్టర్‌ని హత్య చేసినప్పుడు ఏ రోజే నా విచారణ చేపట్టారా అని, ఎమ్మెల్సీ అనంత బాబు ఒక దళిత డ్రైవర్‌ని హత్య చేసే డోర్ డెలివరీ చేస్తే విచారణ లేదని, అమర్నాథ్ అనేటువంటి యువకుడిని పెట్రోల్ పోసి తగలబెడితే విచారణ లేదని, విచారణ చేయకపోగా దోషులు బెయిల్ పై వచ్చినప్పుడు వారికి ఘన స్వాగతం పలికారని ఇలాంటి చరిత్ర వైసిపి పార్టీదని, నేరం జరిగి ఉండవచ్చు అని తెలియగానే సిట్ ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వాన్ని, పవన్ కళ్యాణ్‌ని మీరా విమర్శించేది, మీకు ఆ అర్హత లేదంటూ విమర్శించారు. జనసేన నాయకులు రాజు, అవినాష్ శివ, వేమా భాస్కర్ చైతన్య, కనుపూరు మధు, మల్లికార్జున్, చిల్లకూరు నాయకులు జమాల్ బాషా కొట్టే రాజేష్, మణి, శ్రీను, పరశురాం, వాకాడు నాయకులు చంద్రశేఖర్, మున్నా, చిట్టమూరు నాయకులు భార్గవ్, కోట నాయకులు అల్లంబాబు, గూడూరు రూరల్ నాయకులు హుస్సేన్, పట్టణ నాయకులు చలగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగకు భారీ బందోబస్తు

**- 1,743 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు**







**నెల్లూరు క్రైం, జూన్ 25, ప్రభాతవార్త:** ప్రసిద్ధ బారా షాహిద్ దర్గా రొట్టెల పండు గను ప్రశాంత వాతావ రణంలో, భక్తులకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. జూన్ 26 నుండి 30 వరకు జరగనున్న ఈ వేడుకల బందోబస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డా. ఆజిత వేజెండ్ల పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ ఐదు రోజుల ఉత్సవాల నిర్వహణకు 1,743 మంది పోలీసు సిబ్బందిని రంగంలోకి దించుతున్నట్లు ఎస్పీ తెలిపారు. దర్గా పరిసరాలు, ఘాట్ ప్రాంతాలు, ట్రాఫిక్ మరియు పార్కింగ్ జోన్లను వివిధ సెక్టార్లుగా విభజించి, ప్రతి సిబ్బందికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా గంధ మహోత్సవం రోజున అదనపు అప్రమత్తతతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. టెక్నాలజీతో భద్ర భద్రతను పటిష్టం చేసేందుకు అత్యాధునిక సాంకేతికతను వినియో గిస్తున్నామన్నారు. 96 సిసి కెమెరాలు, 26 డ్రోన్ కెమెరాల ద్వారా కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో నిరంతర తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్యూఆర్టీ బృందాల ద్వారా క్షేత్రస్థాయిలో నిఘా ఉంచామన్నారు. దొంగతనాలు, నేరాలను అరికట్టడానికి సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల వాహనాలకు ఇబ్బందులు కలగకుండా భారీ ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేస్తున్నారు. మూడు ప్రధాన ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్లు, రెండు భారీ వాహనాల డైవర్షన్ మార్గాలు, మొత్తం 21 పార్కింగ్ ప్రాంతాలు, 95 ట్రాఫిక్ రెగ్యులేషన్ పాయింట్లు, 20 మూవింగ్ పార్టీలు ఏర్పాటు చేసామన్నారు. స్పెషల్ పాస్‌లు లేని వాహనాలకు దర్గా లోపలికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విధుల పట్ల అంకితభావంతో, మానవతా దృక్పథంతో భక్తులకు సహాయం చేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి షిఫ్ట్ ప్రారంభం, ముగింపులో బ్రీఫింగ్, డీబ్రీఫింగ్ నిర్వహించాలని, విధుల్లో సమయ పాలన పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సిబ్బందికి అవసరమైన వసతులు, భోజన సౌకర్యాలు కల్పించామని పేర్కొన్నారు. అడిషనల్ ఎస్పీలు (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, (ఏఆర్) వి.అప్పారావు, ఏఎస్పీ దీక్ష, పలువురు డీఎస్పీలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. రొట్టెల పండుగను విజయవంతం చేసేందుకు భక్తులు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు.

## బుట్టి వెంకటసుబ్బారెడ్డి కుటుంబానికి మేకపాటి పరామర్శ



**అనంతసాగరం, జూన్25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో ఇటీవల మృతిచెందిన వైఎస్ ఆర్‌సిపి సీని యర్ నాయకులు బుట్టి వెంకట సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా బుట్టి వెంకటసుబ్బారెడ్డి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన మేకపాటి విక్రమ్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కుటుంబ సభ్యులతో కొంతసేపు మాట్లాడిన ఆయన ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ పార్టీ తరపున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి, వైసిపి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి , సడ్డా రవీంద్రరెడ్డి, బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

### బస్సు పునరుద్ధరణకు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట విద్యార్థుల నిరసన



**మర్రిపాడు, జూన్ 25, ప్రభాతవార్త:** రద్దుచేసిన పాఠశాల బస్సును వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మర్రిపాడు మండలంలోని చుంచులూరు, పడమటి నాయుడుపల్లి పంచాయతీలకు చెందిన నందవరం మోడల్ స్కూల్ విద్యార్థులు గురువారం మర్రిపాడు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈసందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ నందవరం మోడల్ స్కూల్‌కు వెళ్ళే విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఎపిఎస్ఆర్‌టిసి బస్సును రద్దు చేయడంతో ప్రతిరోజూ పాఠశాలకు వెళ్ళడం కష్టంగా మారిందన్నారు. బస్సు లేకపోవడంతో పాఠశాలకు వెళ్ళడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ విజయోత్సవ వేడుకల సందర్భంగా ఆత్మకూరుకు విచ్చేసిన దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి తమ సమస్యను వివరించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరై బాగా చదవుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు. అంతేగాకుండా పాఠశాల బస్సు పునరుద్ధరణకు సంబంధించి ఆత్మకూరు ఆర్టీసి డిపో మేనేజర్‌ను తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు తెలిపారు. అయితే మంత్రి ఆదేశాలు జారీ చేసినప్పటికీ డిపో మేనేజర్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి సనపందన రాకపోవడంతో తమ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళేందుకు మండల విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టినట్లు వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాల బస్సును వెంటనే పునరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని , ఆర్టీసి అధికారులను కోరారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రసన్నపై విమర్శలు మానుకోండి

**: అభివృద్ధిపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధం : నవీన్‌రెడ్డి, ఉదయభాస్కర్**



**విడవలూరు, జూన్ 25 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర నాయకుడు కృష్ణ చైతన్య చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి విమర్శించారు. విడవలూరులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయిలో ప్రజా మద్దతు లేని వ్యక్తి రాష్ట్రస్థాయి నాయకులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్నారని ఆరోపించారు. విడవలూరు అభివృద్ధిపై మాట్లాడే ముందు గతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించాలని సూచించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ముసలరెడ్డి గుంట, పటేల్‌నగర్, ఎలగాలమ్మ గుంట, కామాక్షి నగర్, మన్మధరావుపేట ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీలు నిర్మించినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అభివృద్ధి అంశాలపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావచ్చని నవీన్‌రెడ్డి పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలతో నాయకుల ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే పార్టీ శ్రేణులు తగిన విధంగా స్పందిస్తాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ కోవూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనపల్లి ఉదయ భాస్కర్ మాట్లాడుతూ, కృష్ణ చైతన్య చేస్తున్న విమర్శలు బాధ్యతారాహిత్యమని అన్నారు. గోవర్ధన్‌రెడ్డి జిల్లా వ్యాప్తంగా పార్టీని సమర్థంగా ముందుకు నడిపిస్తున్న నాయకుడని, ప్రసన్న కుమార్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడని పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విడవలూరు, కొడవలూరు మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, కాలువల పనులకు సంబంధించిన వివరాలను సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా సేకరించినట్లు తెలిపారు. అవసరమైతే ఆ వివరాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కాలువల పనులు, నిధుల వినియోగంపై పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అభివృద్ధి అంశాలపై చర్చకు సిద్ధమైతే ఆధారాలతో మాట్లాడతామని అన్నారు. అధికారంలో ఉన్నవారు వ్యక్తిగత విమర్శలు మానుకుని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. వైఎస్సార్సీపీ నాయకులపై మరోసారి చౌకబారు విమర్శలు చేస్తే పార్టీ తరఫున గట్టిగా స్పందిస్తామని హెచ్చరించారు. రాజకీయాల్లో హుందాతనం పాటిస్తూ అభివృద్ధి అంశాలపైనే చర్చ జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డి, పొన్న కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బుచ్చం గారి తిరుపతి, వివేక్ రెడ్డి, శీలు రవి, చౌటూరు సీనయ్య, నక్క దినేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై అప్రమత్తంగా ఉండాలి




**విడవలూరు, జూన్ 25 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై బూత్ స్థాయి ప్రతిని ధులు పూర్తి అవగాహనతో అప్రమత్తంగా వ్యవహ రించా లని మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సూచించారు. కోవూరు నియోజకవర్గ ప్రత్యేక సవరణ పర్యవేక్షణ కమిటీ ఆధ్వర్యంలో విడవలూరులో బూత్ స్థాయి ప్రతినిధులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అత్యంత ప్రాధాన్య అంశంగా పరిగణించాలని అన్నారు. ప్రస్తుతం అమలవుతున్న విధానంలో పాత ఓటర్ల వివరాలు తొలగించి కొత్త జాబితా రూపొందించే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని నాలుగు కోట్లకు పైగా ఓటర్ల వివరాలను పునఃపరిశీలించే ఈ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఓటు ఉందని, గుర్తింపు కార్డు ఉందని నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి అర్హుడి ఓటు జాబితాలో నమోదయ్యేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి ప్రతినిధులపై ఉందన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అర్హత లేని ఓట్లు జాబితాలో చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల నమోదు, సవరణల విషయంలో అలసత్వానికి తావివ్వకుండా అవసరమైతే గృహ గణన ఫారాలను స్వయంగా పర్యవేక్షించి పూర్తి చేయించాలని కోరారు. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత జరుగుతున్న కీలక ప్రక్రియగా దీనిని పరిగణించాలని, కొత్తగా ఓటు హక్కు పొందనున్న యువతకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, కోవూరు నియోజకవర్గ పరిశీలకుడు కొండూరు అనిల్‌బాబు, ఏపీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, కొండూరు వెంకటసుబ్బారెడ్డి, కోడూరు మధుసూదన్‌రెడ్డి, మల్లు జయరామయ్య, కొట్టే మల్లికార్జున, మండల పార్టీ అధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్చార్జి కొండూరు లక్ష్మీనారాయణరెడ్డి, అనపల్లి ఉదయభాస్కర్‌తో పాటు పార్టీ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లారీని ఢీకున్న ఆటో- తొమ్మిది మందికి గాయాలు



**మనుబోలు జూన్ 26 ప్రభాతవార్త :** కూలీలతో వెళుతున్న ఆటో ఆగి వున్న లారీని ఢీకున్న సంఘటన మనుబోలులోని జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో క్షతగాత్రులు చెన్నూరు నుండి మనుబోలు మండలం మడమ నూరు సమీపంలోని రొయ్యలు ఫ్యాక్టరీలకు కూలీలు ఆటోలు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు ట్రాఫిక్‌ను క్రమ బద్దీకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జాతీయ రహదారిపై ఆగిన లారీలను అధికారులు పట్టించుకోకపోవడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.

## ఆటోను ఢీ కొన్న కారు పలువురికి తీవ్రగాయాలు





**కావలి, జూన్ 25 ప్రభాతవార్త :** జలదంకి మండలంలోని ఎల్ఆర్ అగ్రహారం రోడ్డు సమీపంలో కారు అతివేగంతో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొట్టిన సంఘటన గురువారం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న శాతమ్మ, అలఖ్య, ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలు అయ్యాయి. స్థానికు వివరాల మేరకు కావలి నుండి నాగిరెడ్డిపాలెంకు ఆటోలో ఇద్దరు మహిళలు ప్రయాణిస్తుండగా అదే సమయంలో బ్రాహ్మణక్రాక నుండి కావలికి ఓ కారు ఎదురుగా వస్తోంది. ఎల్ఆర్ అగ్రహారం రోడ్డు సమీంపలోకి రాగానే కారు అతివేగంగా వచ్చి ఎదురుగా వస్తున్న ఆటోను ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జు నుజ్జు అయ్యింది. ఆటోలో ప్రయాణిస్తున్న వారికి తీవ్ర గాయాలు కాగా, కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్పగాయాలు అయ్యాయి. వీరందరిని ప్రథమి చికిత్సల నిమిత్తం కావలి వైద్యశాలకు తరలించారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఒకరిని మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించడం జరిగింది. ఈ మేరకు జలదంకి పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సీఎం సభకు స్థల పరిశీలన



**చిల్లకూరు, జూన్ 25, ప్రభాతవార్త :** మండలంలోని కోడూరు గ్రామపం చాయతీలోని పున్నప్పవారిపాలెం గ్రామ సమీపంలో పెన్వర్ రొయ్యల పరిశ్రమ సమీపం వద్ద గురువారం నెల్లూరు జాయింట్ కలెక్టర్, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి జూలై 1వ తేదీ పెన్షన్ కంపెనీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రావడం జరుగుతుందని, అందుకు సంబ ంధించిసీఎం చంద్రబాబు నాయుడు సభ స్థల పరిశీలించారు. అదే విధంగా జాతీయ రహదారి పక్కనే బోధనం టోల్ ప్లాజా వద్ద ఎలిప్యాడ స్థలాన్ని కూడా పరిశీలించడం జరిగింది దీంతో పాటు గూడూరు పట్టణంలోని జడ్పీ బాయ్స్ హై స్కూల్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ వద్ద స్థల పరిశీలన చేసారు. మీరు వెంట గూడూరు ఆర్డీవో అరుణకుమారి, గూడూరు కమిషనర్ మల్లికార్జున రావు, గూడూరు చిల్లకూరు తాసిల్దార్లు ఆర్వి ప్రసాదు, పి.గోపీనాథ్ రెడ్డి, గూడూరుపట్టణ, చిల్లకూరు అధ్యక్షులు పులిమి శ్రీనివాసులు, దువ్వూరు రాజ శేఖర్ రెడ్డి, పెన్వర్ పరిశ్రమ డైరెక్టర్ గంట క్రిష్ణ, నాయకులు సేలం కిరణ్ కుమార్, చిట్టేటి నారాయణ, యలసిరి శ్రీనివాసులు రెడ్డి, పూలిమి శ్రీనివాసులు, చిట్టేటి శ్రీనివాసులు, అబ్దుల్ రహీం, అధికారులు పాల్గొన్నారు.

## వేదగిరిలో వైభవంగా శేష వాహన సేవ

**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త – అగ్రికల్చర్ :** నెల్లూరు రూరల్ మండలం, నరసింహకొండ పై వేదగిరి క్షేత్రంగా వెలసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో గురువారం స్వాతి నక్షత్రం, నిర్జల ఏకాదశి విశేష పర్వదినం సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకం తిరుప్పావడ సేవ వైభవంగా నిర్వహించారు. వేదం మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు భక్తుల గోవిందా నామ స్వమరణాలతో వైభవముగా పంచామృత అభిషేకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరులు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, యంఎల్సీ, జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షులు బీద రవిచంద్ర దంపతులు, దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత శంకర రెడ్డి, కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి, పాలక మండలి సభ్యులు ముత్తంశెట్టి శీనయ్య, మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యాలమూరి రంగయ్య నాయుడు, మల్లికార్జున రెడ్డి, బ్రహ్మయ్య, నూనె మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు. స్వాతి నక్షత్రం సందర్భంగా మొట్టమొదటి సారె శ్రీ స్వామివారికి, అమ్మవార్లకు శేష వాహన సేవ గిరి ప్రదక్షిణ ఉత్సవం జరిగింది. ఉభయకర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు ఉడాలి నరసింహ గణేశన్, యశోధర దంపతులు, వారి కుమారుడు నరసింహ సుధీర్, ఉడాలి సూర్యనారాయణ, భార్గవి దీప్తి దంపతులు, వారి తల్లి వెంకట లక్ష్మి వ్యవహరించారు. భక్తులందరికీ తీర్ధ ప్రసాదాలు వితరణ జరిగింది.

## రెహమతాబాద్ దర్గా వ్యవహారంలో పెరుగుతున్న వివాదాలు

**- సజ్జాదా నషీన్ హాఫీజ్‌బాషా కొనసాగింపుపై ప్రశ్నలు**



**అనుమసముద్రంపేట ,జూన్25, ప్రభాతవార్త:** ఏఎ స్పేట మండలంలోని రహమతాబాద్ దర్గా నిర్వహణ వ్యవహారాలుమరోసారి రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాం శం గామారాయి. దర్గా సజ్జాదా నషీన్‌హాఫీజ్ బాషా కొనసా గింపు వారసత్వ హక్కులు, ఆర్థిక లావా దేవీలు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు వైఖరిపై భక్తులు ,స్థానికమతపెద్దలు, ప్రజాప్రతినిధుల నుంచి పలుప్రశ్నలు వ్యక్తమవు తు న్నాయి.

2023 హైదరాబాద్ లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరి ధిలో నమోదైన ఒక ఫోక్సో కేసుకు సంబంధించి హాఫీజ్ బాషా రిమాండ్‌ఖైదీగా ఉన్నారనే విషయం అప్పట్లో వివాదాస్పదమైంది. అ నంతరం ఆయన వద్దనున్న ముతవల్లి బాధ్య తలను అధికారులు నిలిపివేసినప్ప టికీ సజ్జాదానషీన్ హోదాలో మాత్రం కొన సాగడం ఎందుకు జరిగిందనే ప్రశ్నలు విన్పిస్తున్నాయి. ముతవల్లి పదవి నుంచి తప్పించిన వ్యక్తిని సజ్జాదా నషీన్‌గా కొనసాగించడానికి చట్టప రమైన, పరిపాలనా ఆధారాలు ఏమిటనే విషయంపై స్ప ష్టత కోరుతున్నారు. ముఖ్యంగా తాను వార సత్వ సజ్జాదా నషీన్ అని హాఫీజ్ బాషా పేర్కొంటున్న నేపథ్యంలో ఆవారసత్వ హక్కు ఎలా సంక్రమించిందనే అం శంపై కూడా వివరణ కోరుతున్నారు. హాఫీజ్‌బాషా కుటుంబ ములాలు మహమ్మదాపురానికి చెందినవిగా పేర్కొనబడుతున్న నేపథ్యంలో రెహమతాబాద్ దర్గాతో వారసత్వ సంబంధం ఎలా ఏర్పడిందో దానికి సంబంధించిన వంశవృక్షరికార్డులు, అధికారిక ధృవీకరణలు, వక్ఫ్‌బోర్డు అను మతులున్నాయా అనే ప్రశ్నలు భక్తుల్లో వ్యక్తమవుతున్నాయి.

**ఆర్థిక వ్యవహారాలపై అనుమానాలు :** దర్గా ఆర్థిక వ్యవహారాలపై కూడా అనుమానాలు వ్యక్తమవు తు న్నాయి. హాఫీజ్‌బాషా నిర్వహణకాలం ముగిసే సమయానికి దర్గా ఖాతాలో సుమారు 1.60లక్షలు మాత్రమే ఉన్నట్లు చెబుతున్నారు. అయితే ప్రస్తుతం బోర్డు ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతున్న మూడేళ్ళ కాలంలో సుమారు 3కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్లు వెల్లడుతుండడంతో గత లెక్కలు మరియు ప్రస్తుత లెక్కల మధ్య ఉన్నవ్యత్యాసంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దర్గా ఆదాయ వనరులు, విరాళాలు, ఉరుసు ఉత్స వాల ద్వారా వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలు, ఆడిట్ నివేదికలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని భక్తులు కోరుతున్నారు. గత ఆర్థిక లావాదేవీలపై స్వతంత్ర ఆడిట్ నిర్వహించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు.

**డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ దృష్టికి వ్యవహారం** ఈ నేపథ్యంలో ఇటీవల కొందరు స్థానిక మత పెద్దలు , భక్తులు ఈ వ్యవహారాన్ని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన ఆయన సామాజిక మాధ్యమ వేదిక "ఎక్స్"లో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధికారులను నివేదిక సమర్పించాలని కోరినట్లు తెలిసింది. ఇప్పటివరకు హాఫీజ్‌బాషా సజ్జాదా నషీన్ హోదాలో ఎందుకు కొనసాగుతున్నారనే అంశంపై కూడా వివరణ ఇవ్వాలని ప్రశ్నించినట్లు సమాచారం. దీంతో రెహమతాబాద్ దర్గా వ్యవహారం రాష్ట్ర స్థాయిలో చర్చకు దారితీసింది. భక్తులు, స్థానిక ప్రజలు దర్గా పరిపాలన , వరసత్వ హక్కులు, ఆర్థిక వ్యవహారాలు, వక్ఫ్‌బోర్డు నిర్ణ యాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నారు.

**నజీర్ నివేదికపై సమాధానం లేని ప్రశ్నలు** రెహమతాబాద్ దర్గా వ్యవహారంలో మరో కీలక ప్రశ్న 2023లో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ నియమించిన ప్రత్యేక విచారణాధికారి నజీర్ సమర్పించిన నివేదికకు సంబంధించింది. దర్గా వ్యవహారాలపై విచారణ పరిపేందుకు ఏకసభ్య కమిటీగా నియమించబడిన నజీర్ నివేదికలో ఏమి తేలింది ,ఆ నివేదికను బోర్డు ఎందుకు బహిర్గతం చేయలేదు, అనే ప్రశ్నలు భక్తులు లేవనెత్తుతున్నారు. అలాగే దర్గా భక్తులు సంవత్సరాలుగా సమర్పించిన నగదు, బంగారం, వెండి కానుకలు , ఇతర విరాళాలకు సంబంధించిన పూర్తి లెక్కలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**వారసత్వ హక్కులపై వివాదం** దర్గా వారసత్వం అంశం కూడా వివాదాస్పదంగామారింది. గతంలో దర్గాలో సజ్జాదాగా వ్యవహరించిన గౌస్‌మొహిద్దీన్ కోవూరు కోర్టులో తాను దర్గా వంశానికి చెందిన వాడిని కాదని, అయితే పూజారిగా కొనసాగడానికి అవసరమైన అర్హతలున్నాయని, అర్హతలున్న ఎవరికైనా ఈబాధ్యతలు ఇవ్వవచ్చని, ఇది వంశపారంపర్య పదవి కాదని వాదించి సజ్జాదా నషీన్ హోదా పొందినట్లు సమాచారం. అదే సమయంలో తాను వంశపారంపర్య హక్కుదారుడిని కాదని చెప్పిన కుటుంబం నుంచి వారసత్వ సజ్జాదా హక్కు ప్రస్తుతానికి ఎలా కొనసాగిందనేప్రశ్న కూడా విన్పిస్తోంది . హాఫీజ్‌బాషా సజ్జాదా నషీన్ హోదాను వారసత్వ హక్కు ఆధారంగా కొనసాగిస్తున్నట్లయితే ఆ వారసత్వానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందని కొందరు భక్తులు, షేక్ హోల్డర్లు అభిప్రాయపడుతున్నారు. గతంలో దర్గాతో సంబంధం ఉన్న గౌస్‌మొహిద్దీన్ కుటుంబంలో ఇతర వారసులు ఎవరైనా ఉన్నారా ఉంటే వారి హక్కులు ఏమిటి, వారసత్వహోదా ఒక్క వ్యక్తికే ఎలా సంక్రమించింది అనే ప్రశ్నలు కూడా లేవనెత్తుతున్నారు. ఒకవేళ కుటుంబంలో ఇతర చట్టబద్ధ వారసులున్నట్లయితే వారిని పరిగణనలోకి తీసుకున్నారా వారసత్వ నిర్ణయానికి సంబంధించి ఏదైనా అధికార ప్రక్రియ, వక్ఫ్‌బోర్డు ఆమోదం లేదా కోర్టు ఉత్తర్వులు ఉన్నాయా అనే అంశాలపై స్పష్టత కోరుతున్నారు. దర్గా వంటి ప్రజా విశ్వాసానికి సంబంధించిన మత సంస్థల్లో వారసత్వ హక్కుల నిర్ణయం , వ్యక్తిగత ప్రకటనల ఆధారంగా కాకఉండా, చారిత్రక రికార్డులు, వంశవృక్ష ఆధారాలు , న్యాయపరమైన మరియు పరిపాలనా ధృవీకరణల ఆధారంగా ఉండాలని స్థానిక మత పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

**మద్రాస్ హైకోర్టు స్కీం అమలుపై సందేహాలు** ఈ దర్గా మద్రాస్ హైకోర్టు ఆమోదించిన స్కీం ప్రకారం నిర్వహించబడుతుందని పలుమార్లు ప్రస్తావించబడింది. ఆస్కీం ప్రకారం 16మంది షేర్‌హోల్డర్లకు వాటాలు, హక్కులు ఉన్నట్లు చెబుతున్నారు. అయితే ఆహక్కుదారులకు నిబంధనల ప్రకారం వాటాలు అందుతున్నాయా లేక ఆ వ్యవస్థ అమలులో ఉందా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**న్యాయపరమైన వివాదాలు** ఇదే సమయంలో హాఫీజ్‌బాషా 2023 నుంచి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు నిర్ణయాలపై పలు న్యాయపరమైన కేసులు దాఖలు చేసినట్లు సమాచారం. ఇనిన వివాదాలు, విచారణలు, న్యాయపరమైన పోరాటాల మధ్య కూడా ఆయన సజ్జాదా నషీన్ హోదాలో కొనసాగుతుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేక విచారణాధికారి నివేదికలో ఆర్థిక అవకతవకలపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని ఆరోపణలు విన్పిస్తున్న నేపథ్యంలో ఆ నివేదికలో పేర్కొన్న అంశాలపై బోర్డు ఎలాంటి చర్యలు తీసుకుంది ఏవైనా నిధుల రికవరీ ప్రక్రియ ప్రారంభించబడిందా లేక కేవలం ముతవల్లి పదవి నుంచి తప్పించి సజ్జాదా హోదాలో కొనసాగించడానికే పరిమితమైందా అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

**నజీర్‌నివేదికపై ఈఒ హుస్సేన్ స్పందన** ఈ అంశంపై దర్గా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హుస్సేన్‌ను వివరణ కోరగా నజీర్ సమర్పించిన నివేదిక ఆధారంగా హాఫీజ్‌బాషాకు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు తెలిపారు. మీపై వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో మిమ్మల్ని ఎందుకు తొలగించకూడదు అని వివరణ కోరినట్లు వెల్లడించారు. అయితే ఆసమయంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డు స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో ఉండగా తననున తొలగించే అధికారం స్పెషల్ ఆఫీసర్‌కు లేదని హాఫీజ్‌బాషా కోర్టును ఆశ్రయించినట్లు ఈఒ హుస్సేన్ తెలిపారు. ప్రస్తుతం ఆ అంశంపై రాష్ట్ర వక్ఫ్‌బోర్డు స్థాయిలో విచారణ కొనసాగుతోందని విచారణ అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అయితే నజీర్ నివేదికలోని పూర్తి వివరాలు అందులో చేసిన సూచనలు, వాటిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలపై అధికారికంగా పూర్తి సమాచారం వెల్లడించాలని భక్తులు, స్థానిక మత పెద్దలు డిమాండ్ చేస్తున్నారు.

**శ్వేత పత్రం విడుదల చేయాలన్న డిమాండ్** రాష్ట్ర స్థాయిదృష్టి ఈ అంశంపై పడిన తర్వాత కూడా స్పష్టమైన చర్యలు ఎందుకు కనిపించడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు. దర్గా పరిపాలన , వారసత్వ హక్కులు, ఆర్థిక లావాదేవీలు, విచారణ నివేదికలు, న్యాయపరమైన వివాదాలపై పూర్తిస్థాయి శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని స్థానికులు, భక్తులు, మత పెద్దలు డిమాండ్ చేస్తున్నారు. రెహమతాబాద్ దర్గా వివాదంలో తలెత్తుతున్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు మరియు సంబంధిత పక్షాలు స్పష్టమైన వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. దర్గా పరిపాలనలో పారదర్శకత, చట్టబద్ధత భక్తులవిశ్వాసాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## మత్స్యకారులకు బీమా ధీమా..!

**కోట, జూన్ 25 ప్రభాతవార్త** కడలి కెరటాలకు ఎదురీదుతూ నిత్యం జీవన పోరాటం చేసే గంగపుత్రుల వేట సమయంలో అనుకోకుండా ప్రమాదం సంభవిస్తే.. వారి కుటుంబాల పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు గురయ్యే పరిస్థితి నెలకొంటుంది. ఇలాంటి వారికి బాసటగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు అమలుచేస్తున్నాయి. ఆపదకాలంలో వారి జీవనానికి ఉపయో గపడేలా ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకంలో భాగంగా బీమా సౌకర్యం కలిస్తున్నారు. మత్స్యకార సంఘంలో సభ్యులుగా నమోదైతేచాలు ప్రభుత్వమే వారి పేరున ప్రీమియం చెల్లిస్తుందని మత్స్యశాఖ ధికారి రెడ్డినాయక్ తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో రూ 5లక్షలు ఇచ్చేవారిని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రూ 10 లక్షలకు సాయంను పెంచిం దన్నారు.

## డ్రగ్స్ పై అవగాహన

**బిట్రగుంట జూన్ 25 ప్రభాతవార్త** అక్షయ ఉమెన్ అసోసియేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేకత దినోత్సవం సందర్భంగా బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ వాడటానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా డ్రగ్స్ పొగాకు ఆల్కహాల్ గురించి అవగాహన వాడకం వలన వచ్చే నష్టాలు వైద్యుల సలహాలు గురించి వివరించారు అవగాహన కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యక్రమాల ద్వారా పూర్తి అవగాహన కల్పించి డ్రగ్స్ వాడటానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ రోజు కార్యక్రమంలో అక్షయ అధినేత జీవి శైలజ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రావు గారు ఆధ్యాపక సిబ్బంది పాల్గొనడం పాల్గొనడం జరిగింది


**దావా సమన్లు**

అండర్ ఆర్డర్ 5 రూల్ 1& 5 ఆఫ్ సి.పి.సి.
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం: 1976/2024
ఓ.యస్.నెం. 498/2024

చామల జ్యోత్స్న ది వాది బీయింగ్ మైనర్ రెప్ బై ఇట్స్ నేచురల్ మదర్ గార్డియన్ నేక్స్ట్ చామల వీరవేణి ఎట్ వీరవేణిరెడ్డి.... వాది

VS

చామల శ్రీనివాసులు ఎట్‌డి రేట్ శ్రీనివాసులు రెడ్డి మరియు 4 ఇతరులు...ప్రతివాదులు

టు
నాల్గవ ప్రతివాది
అడ్రసు
చామల నారాయణమ్మ D/o రమేష్‌రెడ్డి కల్పన రెసిడెన్సీ, జొన్నలగెడ్డ కాలేజి ఆఫ్ నర్సింగ్ దగ్గర ,ధనలక్ష్మీపురం, ఎస్‌పిఎస్ఆర్, నెల్లూరు జిల్లా, 524002

పై నెంబరు గల వాది ధావా భూమి కోరి మాపైన ధావా దాఖలు చేసియున్నారు. కనుక మీకు ఆక్షేపణలున్నచో తే 10.07.2026 దిన పగలు 10.00 గంటలకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడర్ ద్వారా గాని, పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకునేది, లేనిచో మిమ్మలను ఎక్స్‌పార్టీగా తీర్మానిరాకబడునని తెలుసుకునేది...

"By Order of the court"

వాయిదా తేది: 10.07.2026
కనిగిరి
తేది: 26.06.2026

శీలం మాలకొండారెడ్డి
వాది తరపు న్యాయవాది
కనిగిరి, మార్కాపురం జిల్లా
సెల్: 9440568714

## జగనన్న కాలనీలో వీధిలైట్లు, శాంతినగర్‌లో పైప్‌లైన్ మరమ్మత్తులు





**బుచ్చి జూన్ 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని కోదండరామస్వామి దేవస్థానం వెనుక జగనన్న కాలనలో వీధిలైట్లు వేయించినట్లు వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి తెలిపారు. అలాగే శాంతిగనగర్‌లో దెబ్బతిన్న పైప్‌లైన్ యుద్ధప్రాతిపాదికన మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు. ఈ రెండు సమస్యలు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు చేయించడం జరిగిందని ఆయన పేర్కున్నారు. వాటర్‌పైప్‌లైన్, వీధి లైట్లు రెండు కీలకం కావడంతో వెంటనే ఆ సమస్యలను పరిష్కరించడం జరిగిందని చెప్పారు.

## పేద విద్యార్థులకు వరం డ్రీమ్ ఇండియా ఫౌండేషన్



**గూడూరు, జూన్ 25, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని సొసైటీలో ఉన్న డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ కార్యాలయంలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత విద్య కొరకు ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం వారి తల్లిదండ్రులతో ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఆర్థిక స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. 36 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారు. ఫౌండేషన్ నిర్వాహకులు బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలనే ఉద్దేశంతో 17 సంవత్సరాల క్రిందట డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి బాగా చదువుకునే పిల్లలను ఎంపిక చేసి వారు పదో తరగతి వరకు ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో చదివించడం జరుగుతుందని ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ వరకు పొడిగించామని తెలిపారు. అనేక మంది పేద విద్యార్థులు ఫౌండేషన్ ద్వారా చదువుకొని పలు ఉద్యోగాల్లో ఉన్నారని ఈ రోజు 12 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని వారికి ఇంటర్మీడియట్ వరకు చదివిస్తామని పేర్కొన్నారు. దశరథరామిరెడ్డి, బాలకృష్ణ రాజు, నాగేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త – వైద్యం :** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ ఆదేశాల మేరకు శుక్రవారం మొహరం పర్వదినం సందర్భంగా సెలవుదినం అయినప్పటికీ జిల్లాలోని విద్యుత్ బిల్లులు వసూలు చేయు అన్ని కేంద్రాలు యదావిధిగా పనిచేస్తాయని నెల్లూరు విద్యుత్ జిల్లా పర్యవేక్షణ అధికారి కె.రాఘవేంద్రం తెలిపారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## జాతీయ పల్స్ పోలియోపై శిక్షణ



**వింజమూరు, జూన్ 25, ప్రభాతవార్త:** జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోవైద్యాధికారి డాక్టర్ మురళి, ఎల్. సృజన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన పల్స్ పోలియో బూత్ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 29, 30వ తేదీలలో గృహ సందర్శనలు చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో 30 పోలియో బూతులను ఏర్పాటు చేసి 3,956 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ పర్యవేక్షణ కోసం 5 రూట్లను ఏర్పాటు చేసి 5 మంది సూపర్వైజర్లను నియమించారు. అలాగే 3 ట్రాన్సిట్ బూతులు, 1 మొబైల్ బూత్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు.ప్రతి ఇంటిని సందర్శించి ఐదేళ్ల లోపు ఏ ఒక్క బిడ్డా పోలియో చుక్కలు పడకుండా చూడాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, సీడీపీవో పద్మజ కుమారి ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకట్ రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ షకీలా నాగేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులకు గడువు పొడిగింపు



**వింజమూరు, జూన్ 25, ప్రభాతవార్త:** కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వింజమూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల గడువును పొడిగించారని వింజమూరు సమగ్ర శిశు అభివృద్ధి అధికారిణి సిహెచ్ పద్మజా కుమారి తెలిపారు. గురువారం స్థానిక ప్రాజెక్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వింజమూరు, కలిగిరి, కొండాపురం, జలదంకి, మండలాల్లో ఖాళీగా ఉన్న 2 అంగన్వాడీ కార్యకర్తలు, 4 మినీ అంగన్వాడీ కార్యకర్తలు మరియు 29 అంగన్వాడీ హెల్పర్ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గడువును ఈ నెల 30 తేదీ వరకు పొడిగించారన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 30 తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు సమగ్ర శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారిణి, ఐసీడీఎస్ ప్రాజెక్టు వింజమూరు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హతలు, వయసు, విద్యార్హతలకు సంబంధించిన పూర్తి వివరాలకు అభ్యర్థులు వింజమూరు ఐసీడీఎస్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె తెలిపారు.

## రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుడిని కలిసిన చేజర్ల యువమోర్చ అధ్యక్షుడు



**చేజర్ల, జూన్ 25, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ యువమోర్చ చేజర్ల మండల అధ్యక్షుడు కుండా శివారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ యువమోర్చ అధ్యక్షులు సునీల్‌రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులో రాష్ట్ర యువమోర్చ అధ్యక్షుల పర్యటన సందర్భంగా ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కుండా శివారెడ్డి చేజర్ల మండలంలో యువమోర్చ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలు, యువతను పార్టీ వైపు ఆకర్షించేందుకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, గ్రామ స్థాయిలో చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి రాష్ట్ర అధ్యక్షులకు వివరించారు. మండలంలో యువత భాగస్వామ్యాన్ని పెంచేందుకు యువమోర్చా నాయకులు చేస్తున్న కృషిని సునీల్‌రెడ్డి అభినందించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. యువతను సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు చేజర్ల మండలంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపి బీఎంఆర్



**కావలి, జూన్ 25 ప్రభాతవార్త :** కావలి, పాత ఊరుకు చెందిన బొంత శ్రీనివాస్‌యాదవ్ సుగుణమ్మ దంపతుల కుమారుడు సాయికుమార్ కవితల వివాహ కార్యక్రమం బుధవారం రాత్రి స్థానిక ఎస్‌ఎంకె కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ ప్రత్యేక ఆహ్వా నితు లుగా పాల్గొని నూతన వధూరులకు పూలబొకే అందజేసి ఆశీస్సులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దేవరాల సుబ్రమణ్యం, రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాధ్యఉఉలు పొట్లూరు శ్రీనివాసులు, పెన్నా డెల్టా వైస్ ఛైర్మెన్ బీద గిరి, జిల్లా తెలుగురైతు ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, మైనార్టీ నాయకులు సర్దార్ కీరవాణి టిడిపి నాయకులు మంచాల ప్రసాద్, గాదంవెట్టి వేణుగోపాల్, గుండ్లపల్లి రమణయ్య జనగర్ల మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## సహాకార ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీకి అడుగులు

**కోట,జూన్ 25 ప్రభాతవార్త :** ప్రాథమిక వ్యవసాయ సమకార సంఘం ( పీఏసీస్ ) ఉద్యోగుల కోసం సమగ్ర హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉన్నత స్థాయి కమిటి సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వం జీతాలు పెంచి సంక్షేమ ప్రయోజనాలు కల్పింనుంది.ఇందులో భాగంగా ఈఆర్‌పీహెచ్‌ఆర్‌ఎంఎస్ మాడ్యుల్‌లో ఉద్యోగుల వివరాలు నమోదు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**జిల్లా స్థాయిలో కమిటీలు :** పాలసీ అములుకు జిల్లా స్థాయిలో డీసీసీబీ పర్సన్ ఇన్‌చార్జ్ ( ఛైర్మెన్ ) అధ్యకుడిగా సాధికార కమిటీని ఏర్పాటు చేశారు.కన్వీనర్‌గా సీఈవో, సభ్యులగా జిల్లా సహకార అధికారి, నాబార్డు డీడిఎం,ఆప్కాబ్ డీపిడిఎం వ్యవహరిస్తారు. కమిటి ధ్రువీకరణ మేరకు ఏ ఉద్యోగుల జీతాలు, ప్రోత్సాహకాలు, సెలవుల వివరాలు ఆన్‌లైన్‌లో చేస్తారు.ఇవి అమలయ్యేలా కమిటీ పర్యవేక్షిస్తుంది. గతంలో మాదిరిగా మాన్యువల్‌గా నచ్చినట్లు నియామకాలు చేపట్టడం, ఇక కుదరుదు. హెచ్‌ఆర్ పాలసీ లోకి జిల్లాలో 86 సొసైటిలు ఉండగా తొలి విడతగా 36 సొసైటిల్లోని 230 ఉద్యోగులను అర్హలుగా గుర్తించారని అధికార వర్గాలు తెలిపాయి. జిల్లాలోని సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు హెచ్‌ఆర్ పాలసీకి రానున్నారు. వీరికి ప్రత్యేక వేతనంతో పాటు అదనపు భత్యాలు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## బట్రెడ్డిని పరామర్శించిన మేకపాటి విక్రమ్‌రెడ్డి



**అనంతసాగరం ,జూన్25,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ బట్రెడ్డి నాగేంద్రరెడ్డి తండ్రికి ఇటీవల శస్త్ర చికిత్స జరగడంతో గురువారం వారి నివాసానికి వెళ్ళిన ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడిన మేకపాటి విక్రమ్‌రెడ్డి ధైర్యంగా ఉండాలని సూచిస్తూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తమ ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ మేకపాటి విక్రమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ విజివేముల పిచ్చిరెడ్డి, వైఎస్‌ఆర్‌సిపి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## సీనార్డ్ ఆధ్వర్యంలో కన్వర్జెన్సీ అవగాహన సమావేశం



**కొడవలూరు, జూన్ 25 ప్రభాతవార్త:** సీనార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, డి.కే.ఎ ఆస్ట్రియా సహకారంతో కొడవలూరు మండల కేంద్రంలోని సచివాలయంలో గురువారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనార్డ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షేక్ మొబీమా, మండల కోఆర్డినేటర్ సుజన మాటాడుతూ సి.ఆర్.ఎఫ్-ఎఫ్.ఎస్ ప్రాజెక్టు లక్ష్యాలు, ఆశయాలను వివరించారు. గ్రామీణాభివృద్ధి, రైతులు, మహిళా సంఘాలు, గ్రామీణ కుటుంబాల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. డివిజనల్ ఇన్చార్జి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. వివిధ శాఖల సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంపీటీ శ్రీకాంత్, కవితారాణి, గ్రామ నాయకుడు ఎస్.కే. జిలానీ భాష తదితరులు హాజరయ్యారు.

## గ్రామ సమస్యలపై అధికారులతో ముఖాముఖి



**విడవలూరు, జూన్ 25 ప్రభాతవార్త:** మండలంలోని ఊటుకూరు గ్రామంలో వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం నాలుగో విడత గ్రామసభ నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామాభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు,సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులతో అధికారులు చర్చించారు.గ్రామస్థుల నుంచి వినతులు,ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అబ్దుల్ సలాం, వీఆర్వోలు మస్తాన్, చంద్రశేఖర్, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వ్యసనాలకు దూరమే ఉజ్వల భవిష్యత్తుకు బాట



**విడవలూరు, జూన్ 25 ప్రభాతవార్త:** వ్యసనాలకు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోగలరని కొడవలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ. దుర్గా ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మత్తు పదార్థాల దుష్పరిణామాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత జీవితాలను నాశనం చేయడంతో పాటు వారి విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. క్షణిక ఆనందం కోసం వ్యసనాలకు లోనుకాకుండా లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వల్ల శారీరక, మానసిక, సామాజిక సమస్యలు తలెత్తుతాయని వివరించి అవగాహన కల్పించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల విక్రయాలు జరుగుతున్నట్లు తెలిసినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నరేష్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వెంగమాంబ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**దుత్తలూరు జూన్ 25 ప్రభాతవార్త :** మండలంలోని నర్రవాడలో శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లుపై శుక్రవారం నర్రవాడలోని దేవస్థాన ఆవరణంలో కావలి ఆర్‌డిఓ ఎలిషా అధ్యక్షతన సమీక్ష సమావేశం జరుగుతుందని ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈసమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరౌతున్నారు. ఉదయం 10.30 నిమిషాలకు ప్రారంభం అయ్యే ఈ సమావేవానికి అన్ని శాఖల అధికారులు తగిన వివరాలతో హాజరుకావాలని ఆయన కోరారు. కాగా వెంగమాంబ బ్రహ్మోత్సవాలు జులై 5 నుండి 9 వరకు జరగనున్నాయి.

## రెవెన్యూ గ్రామ సహాయకుడికి తీవ్రగాయాలు





**విడవలూరు, జూన్ 25 ప్రభాతవార్త:** మండలంలోని వావిళ్ల గ్రామానికి చెందిన రెవెన్యూ గ్రామ సహాయకుడు దర్శకుంట వెంకటేశ్వర్లు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. గ్రామంలోని అరుంధతివాడకు చెందిన వెంకటేశ్వర్లు కొంతకాలంగా రెవెన్యూ గ్రామ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే.. అలగానిపాడు గ్రామ వీఆర్వోను స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి గ్రామానికి తీసుకెళ్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద దింపిన అనంతరం వెంకటేశ్వర్లు తన ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా ఎదురుగా వచ్చిన కారు రాంగ్‌రూట్‌లో వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. సమాచారం అందుకున్న తహశీల్దార్ ఏ. లక్ష్మీప్రసన్న ఆసుపత్రికి చేరుకుని వైద్యులను కలిసి వెంకటేశ్వర్లు ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి వాహనాన్ని గుర్తించి పట్టుకున్నట్లు సమాచారం. వెంకటేశ్వర్లు త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు, రెవెన్యూ సిబ్బంది ఆకాంక్షిస్తున్నారు.

## రిటైర్డ్ ప్రధానోపాధ్యాయిని లలితమ్మ మృతి



**కోవూరు, జూన్25 ప్రభాతవార్త :** కోవూరులోని బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఎంతోమంది విద్యార్థినులకు విద్యాభ్యాసం అందించి ఎన్నో మార్లు ఉత్తమ టీచర్‌గా అవార్డు తెచ్చుకున్న ఎల్లసిరి లలితమ్మ అకాల మృతి చెందారు. వీరు ఏ పాఠశాలలో పనిచేసినా ఆ పాఠశాలలో నిబద్ధతతో పనిచేసి విద్యాశాఖ ఉన్నతాధికారుల మన్ననలు కూడా పొందారు. ఆమె అకాల మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు అని పలువురు సీనియర్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

## కోనూరు కుటుంబానికి సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం



**విడవలూరు, జూన్ 25 ప్రభాతవార్త:** మండలంలోని ఊటుకూరు గ్రామంలో కోనూరు బాలచంద్ర ఇంటిపై ఇటీవల పిడుగు పడడంతో ఇంట్లోని గృహపకరణాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై స్పందించిన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తిరకాల సీనయ్య సూచనల మేరకు గురువారం మధ్యాహ్నం గ్రామంలో బాధిత కుటుంబాన్ని సంఘం ప్రతినిధులు పరామర్శించారు. అనంతరం జిల్లా కమిటీ తరఫున రూ.10,000, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దద్దోలు పవన్ తేజ కుమారుడు దద్దోలు కోసల రామా తరఫున రూ.10,000 కలిపి మొత్తం రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే విడవలూరు తహసీల్దార్‌ను కలిసి నష్టపరిహారం త్వరగా మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్‌ను కలిసి ప్రభుత్వం నుంచి రావలసిన సహాయ సహకారాలు త్వరితగతిన అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి ముక్కు రాధాకృష్ణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దద్దోలు పవన్ తేజ, అన్నారెడ్డి పాలెం గ్రామ నాయకులు సింహాద్రి అయ్యప్ప, మడపర్తి గౌతమ్, జానా మహీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**కోవూరు, జూన్25 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో ఉన్న ఏసీసీ కళ్యాణ మండపంలో ఇందుకూరుపేటకు చెందిన వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మావులూరు శ్రీనివాసులురెడ్డి సోదరులు శ్రీధర్‌రెడ్డి గిరిజ కుమారుడు, లక్ష్మీ మనోజ్ఞల కళ్యాణ కార్యక్రమానికి గురువారం మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరై వధూవరు లను ఆశీర్వదించారు.సర్వేపల్లినియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతిరావు, ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయ్‌కుమార్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గ పరిశీలకులు అనిల్‌బాబు, మండల అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు హరిప్రసాద్‌రెడ్డి, మోర్ల భరత్, డాక్టర్ అల్లాభక్షు, దేవిరెడ్డి సాయిరెడ్డిలు ఉన్నారు.

## సర్ కార్యక్రమం పారదర్శకంగా పూర్తి కావాలి



**కోవూరు, జూన్25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం సూపర్‌వైజర్లకు పలు సూచనలు జారీ చేశారు. ప్రతి బీఎల్‌వో వారికి కేటాయించిన పోలింగ్ బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఎలక్షన్ కమిషన్ అందజేసిన ఫారాలు వారికి అందజేసి వాటిని నింపి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సూపర్‌వైజర్లు కూడా ప్రతి రోజూ ప్రతి బీఎల్‌వో పరిధిలో ర్యాండమ్ చెకింగ్ చేసి ఈ ఫారాలు బీఎల్‌వోలు ఇచ్చారా.. ఇంకెవరైనా ఇచ్చారా అనే విషయాలు కూడా ఆకస్మికంగా తనిఖీ చేయాలన్నారు. ఎలక్షన్ కమిషన్ వారికి కేటాయించిన విధులు బాధ్యతలను సక్రమంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్హత కలిగిన వారికి ఓట్లు తప్పక ఉండాలని, అదే సమయంలో మృతులు, పర్మినెంట్‌గా మైగ్రేట్ అయిన వారి పేర్లు లిఖితపూర్వకంగా తొలగించేలా చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటు హక్కు కల్పించేలా బీఎల్‌వోలు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో తహసీల్దార్ సుబ్బయ్య, డిప్యూటీ తహసీల్దార్ బషీర్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఆర్ఐలు చాణక్య, పద్మావతి, సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీనివాసులు, సురేష్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పూజలు





**కోవూరు, జూన్25 ప్రభాతవార్త :** కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న షిరిడీ సాయి బాబా మందిరంలో గురువారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జగదీష్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దాసరరాజు హిమవతి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేంద్రంలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తగా పచ్చిపాల రాజా విక్రమ్‌రెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు శేఖర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## రొట్టెల పండుగ సందర్బంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటు



**నెల్లూరు,జూన్25 ప్రభాతవార్త విద్య :** నేటి నుండి ఈనెల 30వ తేదీ వరకు నగరంలో ఘనంగా నిర్వహించనున్న రొట్టెల పండుగకు వచ్చే భక్తుల సౌకర్యార్ధం తమ సంస్ద నెల్లూరు నగరం నుండి జిల్లాలోని ప్రముఖ దర్గాలకు, ఇతర రాష్ట్రాల నుండి నెల్లూరు నగరానికి చేరుకునేందుకు 52 ప్రత్యేక బస్సులను నడుపడం జరుగుతుందని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ షేక్.షమీమ్ తెలిపారు. గురువారం ఆమే ప్రభాతవార్తతో మాట్లాడారు. నెల్లూరు ప్రధాన బస్టాండు నుండి కసుమూరు కు 20 బస్సులు, రైల్వేస్టేషన్ నుండి కసుమూరుకు 10, వెంకటాచలం నుండి కసుమూరుకు 2 బస్సులు, నెల్లూరునగరం నుండి ఎఎస్‌పేటకు 8బస్సులు, ఆత్మకూరునుండి ఏఎస్ పేటకు 12 బస్సులు నడపటం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక బస్సుల్లో కూడా స్త్రీశక్తి ,దివ్యాంగశక్తి పథకాలు వర్తిస్థాయన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల నుండి నెల్లూరుకు వచ్చే భక్తుల కోసం నెల్లూరు నుండి చెన్నైకి రెండుబస్సులు, బెంగుళూరుకు 04 బస్సులు, కడపకు 3 బస్సులు, విజయవాడకు 5 బస్సులు, హైదరాబాద్‌కు 2, ఏఎస్‌పేట నుండి బెంగుళూరుకు 1 బస్సు నడపటం జరుగుతుందన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటే అప్పటి కప్పుడు కూడా అదనపు బస్సులు నడపటం జరుగుతుందని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పంటలలోని మెళకువలపై రైతులకు అవగాహన



**కలువాయి జూన్ 26 ప్రభాతవార్త :** రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజనల్ వేసిన పంటల గురించి సమగ్ర యాజమాన్య పద్దతులు శశ్యరక్షణ,చర్యలు ను వివరించి అలాగే పంటలలోని మెళకువలను రైతులకు మండల వ్యవసాయాధికారి ఆర్ వెంకటేశ్వర్లు వివరించారు. మండలంలోని మదన్నగారిపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో ఉన్న వెంకట రామరాజుపేట గ్రామంలో గురువారం ఆర్‌పిఎల్ బేస్టు శిక్షణ నిర్వహించారు. ఈక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆర్ వెంకటేశ్వర్లు తో పాటు ఉద్యాన అధికారి మితిలా, ఏఇఒ రామకృష్ణ,విఏఏ పద్మారెడ్డి,న్యేచిరల్ ఫార్మింగ్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్బంగా రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతు ఏపి,ఏఐఎంఎస్ ద్వారా ప్రభుత్వ కొత్తగా తీసుకొని వచ్చిన యూరియా,డిఏపి, పంపిణి పద్దతిని రైతులకు వివరించారు. ప్రస్తుతం రైతులు వేసిన పంటను వారి రైతు సేవా కేంద్రం నందు విఏఏ,విహెచ్‌ఏల ద్వారా పరిశీలన చేసుకొని యూరియా ,డిఏపి పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా వ్యవసాయశాఖ ద్వారా అందుబాటులో ఉన్న 50 శాతం రాయితీతో వచ్చే రొట్టే విత్తనాలు, వాటి ఉపయోగల గురించి రైతులకు వివరించారు. నిమ్మలో పూత నియంత్రణ ,చీడపీడల వాటి నివారణ చర్యలు ప్రస్తుతం ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడీలో ఉన్న పథకాల గురించి ఉద్యాన వన అధికారి మితిలా రైతులకు వివరించారు.

## వైభవంగా అంకురార్పణ



**కోవూరు, జూన్ 25 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అంకురార్పణ కార్యక్రమంతో బ్రహ్మోత్సవాల ప్రారంభ దశను చేపట్టారు. ఈ సందర్భంగా



ఆలయ ప్రధానఅర్చకులు విశ్వనాథం సుబ్బ రామయ్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రాత: కాలమునే పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ అంకురార్పణ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి చేవూరు కృష్ణప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ఆత్మారామస్వామి వారి శేషవాహనోత్సవం





**సంగం జూన్ 25 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ సీతాలక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు శేషవాహనంపైన విష్ణుమూర్తి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామోత్సవంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరవశించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా దొడ్లపద్మనాభరెడ్డి, దొడ్ల వరదారెడ్డి కాగా, దొడ్ల వారి కుటుంబం తరపున బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన దొడ్ల కోదండరామిరెడ్డి ఉత్సవంలో పాల్గొన్నారు .అర్చకులు కోదండరామిరెడ్డికి వేద ఆశీర్వచనాలు అందించి సన్మానించారు. అలాగే ఆలయ ఇఒ చిల్లకూరు వరప్రసాద్‌రెడ్డి, కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌నుండి వచ్చిన పూసలవారి కోలాటం భక్తుల్నిఆకట్టు కుం ది. కార్యక్రమాలకు ప్రత్యేక ఉభయకర్తలుగా మద్దిశెట్టి వెంకటరమణయ్య, జగన్నాధం ఏడుకొండలు ,కీర్తిశేషులు పాటూరు బుజయ్య, సూరా వెంకటేశ్వర్లు, భీమతాటి రాము, వేదగిరి భరత్‌కుమార్, పగడాల శ్రీహరి , వ్యవహరించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కాకర్ల ఢిల్లీ పర్యటన



**వింజమూరు, జూన్ 25, ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చేందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ న్యూఢిల్లీలో వరస కేంద్ర మంత్రులు కీలక నేతలను కలిసి పలు కీలక అంశాలపై చర్చించి సానుకూల హామీలను సాధించారు. కేంద్ర కమ్యూనికేషన్ గ్రామీణ అభివృద్ధిశాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీని పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్, రాజ్యసభ సభ్యులు భువనేశ్వర్ కాలితాను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజవర్గంలో సెల్ టవర్ సిగ్నల్ సమస్య ఉన్న గ్రామాల సమస్యను పెమ్మసానికి సిగ్నల్ సమస్యను వివరించారు. సమస్యలు విన్న పెమ్మసాని 34 మొబైల్ టవర్లను ఏర్పాటుకు 34 కోట్ల రూపాయలను మంజూరు చేస్తామన్నారు. మొబైల్ టవర్ ఏర్పాటుకు సహకరించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కాకర్ల. కృతజ్ఞతలు తెలిపారు. ఈ టవర్లు ఏర్పాటుతో ఇప్పటివరకు సిగ్నల్ లేక ఇబ్బంది పడుతున్న గ్రామాలకు హై స్పీడ్ ఇంటర్నెట్ మెరుగైన మొబైల్ సేవలు అందుబాటులోకి రానున్నాయి దీంతో విద్యార్థులకు ఆన్లైన్ విద్య యువతకు ఉపాధి రైతులకు వ్యవసాయ సమాచారం ప్రజలకు డిజిటల్ ప్రభుత్వ సేవలు సులభతరం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే టవర్ల ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కొండాపురం నివాసి టెలికాం అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూషను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే నియోజకవర్గంలో కనెక్టివిటీ రోడ్లు కొరకు కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కారీ కలిసి జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న గ్రామాలు మండల కేంద్రాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కనెక్టివిటీ రోడ్లు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ప్రజలు ఎన్‌హెచ్ రహదారులు చేరుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని రోడ్లు అభివృద్ధి చెందితే వ్యవసాయ ఉత్పత్తుల రవాణా వాణిజ్యం విద్య వైద్య సేవలో మెరుగుపడతాయని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి గడ్కారీ సానుకూలంగా స్పందిస్తూ నియోజవర్గ ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే అటవీ భూముల సమస్యలపై పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్ రాజ్యసభ సభ్యులు భువనేశ్వర్ కాలితకు అటవీ భూముల సంరక్షణ వినియోగ మార్గదర్శకాలు అటవీ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. గ్రామీణ అభివృద్ధి ప్రజల అవసరాలు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత సాధించే విధానాలను వివరించారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి అంశాలపై ఛైర్మన్ సానుకూల వ్యక్తం చేశారని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు.

## ఆత్మహత్యలు నివారణ అంశంపై విద్యార్దులకు అవగాహన సదస్సు



**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త-విద్య** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని స్థానిక కరెంటు ఆఫీసు సెంటర్‌లోని కృష్ణచైతన్య జూనియర్ కళాశాలో విద్యార్దులకు ఆత్మహత్యలు, నివారణ లపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖీవన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్స్ జి.సాధన, పి.శారధలు పాల్గొని మాట్లాడారు. తమ ప్రాజెక్టు డైరెక్టర్ సుజన్ ఆదేశాల మేరకు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నేడుఅవగాహన సదస్సు నిర్వహించటం జరిగిందన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అరాచకాలు, విద్యార్దుల ఆత్యహత్యలు, వాటి నివారణ, బాలల హక్కులు, ఆత్యవసర రక్షణ, సైబర్ భద్రత, తదితరఅంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో మహిళలకు ఉపయోగపడే హెల్ప్‌లైన్ నెంబర్స్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్1098, 14416 నెంబర్స్‌ను అందరూ గుర్తు ఉంచుకోవాలన్నారు. అన్నీ సమస్యలకు చావు పరిష్కారం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమణయ్య, వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు



**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త – వైద్యం** జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారిణి/డిస్ట్రిక్ట్ అప్రాప్రియేట్ అథారిటీ డా.సుజాత ఆధ్వర్యంలో తన ఛాంబర్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వార గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం గురువారం నిర్వహించారు. జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం అమలు పై సమీక్షించా రు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి/డిస్ట్రిక్ట్ అప్రాప్రియేట్ అథారిటీ డా. సుజాత మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ నిర్వాహకులు ఎట్టి పరిస్తులలో లింగ నిర్ధారణ పరీక్షలుచేయకూడదని, అట్లుచేసినట్లు మాదృస్టికి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పిసి పిఎన్డిటి చట్టం ఉల్లంగనపై పిర్యాదు చేయటానికి టోల్ ఫ్రీ నెంబర్: 180023 32447 తీసుకువచ్చిందని, దీన్ని ప్రతిఒక్క స్కానింగ్ సెంటర్ వారు తప్పక వారి సెంటర్‌లో ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి/డిస్ట్రిక్ట్ అప్రాప్రియేట్ అథారిటీ డా.సుజాత యాజమాన్యం వారిని ఆదేశించారు. సదరు చట్టం క్రింద రిజిస్టర్ అయిన ప్రతి వైద్యుడు వారు స్కానింగ్ చేసిన ప్రతి ఒక్కరి వివరాలను సంబందిత రిజిస్టర్ నందు నమోదు చేయాలనీ, అందులో గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వివరములు సంబంధిత ఆన్లైన్ పోర్టల్‌లో ఫాం ఎఫ్‌లో తప్పనిసరిగా నమోదు చేయవలెనని తెలియచేసారు. రెఫెరల్ స్లిప్ లేకుండా ఎట్టి పరిస్థితులలోనూ స్కానింగ్ పరీక్షలు చేయకూడదని, వారు వైద్యం చేస్తున్న గర్భిణీ స్త్రీలకు కూడా సెల్ఫ్ రెఫెరల్ స్లిప్ తప్పనిసరని, మరీ ముఖ్యంగా ఆర్ఎంపిలు స్కానింగ్ పరీక్షలకు రెఫెరల్ చేయకూడదని ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంగిస్తే స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, ఆర్ఎంపిలపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు చట్టంకు లోబడి తమ స్కానింగ్ కేంద్రాలు నిర్వహించుకోవాలని, చట్ట నియమ నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. పిసిఅండ్‌పిఎన్‌డిటి యాక్ట్ క్రింద స్కానింగ్ చేసిన వివరాలను నమోదు చేసిన రిజిస్టర్, ఫాం ఎఫ్‌లు అధికారులు తనిఖీ కొరకు రెండు సంవత్సరాలు భద్రపరచాలని ఆదేశించారు. ఆంధ్ర ప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం కింద జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్‌లు, హాస్పిటల్ల వైద్యులు ఎవరైనా స్కానింగ్‌కి రెఫర్ చేస్తే వారికి ఎట్టి పరిస్తులలోను స్కానింగ్ పరీక్షలు నిర్వహించకూడదని, అట్టి వారి సమాచారం వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు తెలియచేయవలసిందిగా స్కానింగ్ కేంద్ర నిర్వాహకులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి/డిస్ట్రిక్ట్ అప్రాప్రియేట్ అథారిటీ డా. సుజాత ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం జిల్లా స్థాయి సలహా సంఘం చైర్ పర్సన్ డా.సిహెచ్ కిరణ్ మాట్లాడుతూ జిల్లాలో భ్రూణ హత్యలు పూర్తిగా అరికట్టే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆడ పిల్లల పుట్టుక ఆవశ్యకత పై, పిసి పిఎన్డిటి టోల్ ఫ్రీ నెంబర్ పై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. పిసి అండ్ పిఎన్‌డిటి యాక్ట్ ప్రోగ్రాం అధికారులు వారి పరిధిలోని స్కానింగ్ కేంద్రాలను విస్తృతంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టవలిందిగా కోరారు. ఈ జూమ్ సమావేశంలో చైర్ పర్సన్ డా. సి హెచ్ కిరణ్, కమిటీ సభ్యులు పెడియాట్రిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. లక్ష్మి ప్రసన్న, అనాటమి అసోసియేట్ ప్రొఫెసర్ డా. స్వర్ణ రెడ్డి, డిఐఒ డా. ఎ. ఉమామహేశ్వరి, డెమో కె. కనకరత్నం, ఎన్ జిఒలు, జి. కవిత రెడ్డి, జె. శ్రీనివాసరావు, కె. కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## సాయిష డెంటల్ కేర్ ప్రారంభం



**కావలి, జూన్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా మాజీ మున్సిపల్ చైర్మెన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నా యుడుడెంటల్ సర్జన్ డాక్టర్ కె.మంజుష ఆధ్వర్యంలో సాయిష డెంటల్ కేర్ ఆసుపత్రిని చిన్నపిల్లల వైద్యులు మ నోహర్‌బాబుచే గురువారం ప్రారం భించారు. డాక్టర్ మనోహర్‌బాబు దంపతులకు డాక్టర్ మంజుషపూలబొకే అందజేసి ఘనంగా సత్కరించి ఆశీ స్సులు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటటణంలో నిష్టాతులైన ఎంతోమంది పేద ప్రజలకు వైద్యం చేస్తూ అండగా నిలిచిన డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు వైద్యశాలలో డెంటల్ ఆసుపత్రి ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ దంత వైద్యశాల దినదినాభివృద్దిచెందాలని కోరారు. వైద్యశాల సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 5తరగతి నుంచి ఇక హిందీ పాఠాలు..!

### ఈ ఏడాది నుంచే అమలు..





**కోట, జూన్25 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలల్లో అయిదో తరగతి నుంచి హిందీ భాషను బోధించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఆమేరకు పాఠ్యాంశాలను రూపొందించి. ఈఏడాది నుంచి ప్రారంభించే హిందీ బోధన కోసం తెలుగు పాఠ్య పుస్తకంలోనే తొమ్మిది పేజీలు దీని కోసం కేటాయించింది. 40 ఏళ్ల కిందట అయిదో తరగతి నుంచి హిందీ బోధనఉండేది. తర్వాత ఐదువ తరగతిలో తొలగించారు. జాతయ భాషపై అవగాహన పెంపోదిం చేందుకు మళ్లీ ఈ తరగతిలో హిందీని ప్రవేశ పెట్టారు.

**అవగాహన పెంపొందించాలని..** జాతీయ స్థాయిలో త్రిభాషా సూత్రం ప్రకారం హిందీకి ప్రాధాన్యత ఉంది. రాష్ట్రంలోని విద్యార్థులు హిందీ భాషలో వెనుకబడుతున్న పరిస్థితులను గుర్తించిన ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో భాగంగా దీన్ని ప్రవేశ పెడుతోంది. ఆరో తరగతిలోకి వచ్చిన విద్యార్దులు హిందీ నేర్చుకోవడంలో అయోమయానికి గురువుతున్న నేపధ్యంలో ఐదో తరగతిలోనే భాషను పరిచయం చేసేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు విద్యా రంగ నిపుణులు చెబుతున్నారు.

**తెలుగు ఆంగ్లంతో పాటు :** తెలుగు, ఆంగ్ల భాషలతో కూడిన ల్యాంగ్వేజ్ సెమిస్టర్ 1 గా ఉన్న పుస్తకంలో హిందీ పాఠ్యాంశాలకు కొన్ని పేజీలుకేటాయించారు. హిందీ అక్షరాలు, వర్గమాలతో పాటు ఒత్తులు, చిన్న పదాలతో కూడిన పాఠాలు ఉన్నాయి. విద్యార్థులను ఆకట్టుకునేలా ఆకర్షణీయమైన చిత్రాలు, బొమ్మలతో వీటిని రూపొందించారు. ఇప్పటికే ప్రాధమిక ప్రాధమికొన్నత పాఠశాలల్లో విద్యార్దులకు ఈ పుస్తకాలను పంపిణీ చేశారు.

## హైస్కూల్ ప్లస్.. ప్రవేశాలు మైనస్

### కూటమి ప్రభుత్వం చొరవ చూపాలని వేడుకోలు







**కోట, జూన్ 25 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల్లోని ఉన్నత పాఠశాలల్లోనే హైస్కూల్ ప్లస్ పేరుతో ఇంటర్ తరగతులు నిర్వహించడం మేలనిని గత వైకాపా ప్రభుత్వం ప్రారంభించింది. అధ్యాపకలను నియమించడం, వసతులు కల్పించడం వటి చర్యలేవీ తీసుకోకుండానే కొనసాగించడంతో విద్యార్ధునులకు ఇక్కట్లు తప్పలే దు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అదే పరిస్దితి నెలకొంటుంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనైనా మెరుగు పరచాలని విద్యార్దులు తల్లిదండ్రులు కోరుతున్నారు. కోటలోని ఏవికేఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు ఇంటర్ విద్యను అభ్యసిస్తున్నారు. ఇక్కడ విద్యార్దులకు అనుగణంగా అధ్యాపకులు ఉండాల్సి ఉన్నా.. అందుకు సరిపడ్డా అధ్యాపకులు లేరు. ఫిజిక్స్, జువాలజీ, అధ్యాపకులు లేరు. గత విద్యా సంత్సరం ఇక్కడ హెచ్‌ఎం.కరుణాకర్‌రెడ్డి. తన సొంతడబ్బులు ఇచ్చి అధ్యాపకులును నియామించుకొని విద్యార్దులకు పాఠాలు చెప్పించారు. గత విద్యా సంవత్సరం 60 విద్యార్దుల చేరగా ప్రస్తుతం 30 మంది చేరారు. అధ్యాపకులు లేకపోవడంతో ప్రవేశాలు జరగడంలేదని విద్యార్దులు తల్లితండ్రులు ఆరోపిస్తున్నా రు. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని తగినంత మంది అధ్యాపకులను నియమిస్తే ఇక్కడ ఇంటర్‌లో ప్రవేశాలుపెరుగుతాయి. ఇక్కడ సమస్యలపై ఆర్ఐవోను ప్రభాతవార్తతో ఫోన్‌లో ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## రొట్టెల పండుగకు ఏఎస్‌పేట రహమతాబాద్ దర్గాలో ఘన ఏర్పాట్లు

### - భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం- దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హుస్సేన్



**అనుమసముద్రంపేట, జూన్25, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలోని బారాషాహీద్ దర్గాలో జరిగే ప్రసిద్ధ రొట్టెల పండుగ సందర్భంగా ఏఎస్‌పేటమండలంలోని రహమతాబాద్ దర్గాకు వచ్చే భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు దర్గా ఇఒ షేక్ మొహమ్మద్ హు స్సేన్ తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లక్షలాదిమంది భక్తులు బారాషాహీద్ దర్గాను సంద ర్శించడంతోపాటు రహమతాబాద్ దర్గా, కసుమూరు దర్గాలను కూడా దర్శించుకుంటారని పేర్కొన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అనిన శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దర్గా ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్ధం బారికేడ్లు, షామియానాలు , తాగునీటి సదుపాయం, ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఐదురోజుల పాటు రోజుకు రెండు పూటలా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించామని, మండలంలోని అన్ని శాఖల అధికారులకు లేఖల ద్వారా సహా య సహకారాలు అందించాలని కోరామన్నారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు అవసరమైన వైద్యసేవలు , మందుల పంపిణీ చేపట్టనున్నా మన్నారు. భక్తుల భద్రత కోసం 150మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, విఆర్‌ఒలు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు కూడా సేవలు అందించనున్నారన్నారు. దర్గాకు వచ్చే భక్తులు వాహనాల్లో ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా రావాలని ఈసందర్భంగా ఈఒ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. రొట్టెల పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించాల్సిందిగా ఆత్మకూరు ఆర్‌డిఒ ఏఎస్‌పేట తహసిల్దార్‌కు ఆదేశాలు జారీచేసినట్లు ఆయన తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి పండుగను విజయవంతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, జూన్25 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోవూరు మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని అందులో నెలకు నాలుగు సార్లు గ్రామసభలు నిర్వహించి రైతుల ద్వారా భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే వాటిని లిఖిత పూర్వకంగా అర్జీ రూపంలో తీసుకుని వాటిని సకాలంలో పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చారని డిప్యూటీ తహసీల్దార్ బషీర్ తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీలో గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ గ్రామసభలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గురువారం నిర్వహించిన ఈ గ్రామసభలో 7 అర్జీలనుస్వీకరించడం జరిగిందన్నారు. వాటిని పరిశీలించి సకాలంలో పరిష్కరిస్తామన్నారు. సర్వేయర్ రమేష్ గౌడ్, ఆర్ఐ చాణక్య , రైతులు ఉన్నారు.

## వీపీఆర్ నేత్ర సేవలు అమోఘం



**కోవూరు, జూన్25 ప్రభాతవార్త :** ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన వీపీఆర్ నేత్ర పేద ప్రజానీకానికి పూర్తి స్థాయిలో ఉపయోగపడుతుందని పడుగుపాడు టీడీపీ నాయకుడు జెట్టి మదన్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీలో గురువారం నిర్వహించిన వీపీఆర్ నేత్ర శిబిరానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బయట ఆసుపత్రిలో వేలాది రూ పాయలు ఖర్చు పెట్టాల్సిన ఈ పరీక్షలకు సంబంధించి వీపీఆర్ నేత్ర ద్వారా ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలతో పాటు ఆపరేషన్‌లు కూడా వీపీఆర్ నేత్ర ద్వారా చేయడం జరుగు తుందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రవేపెట్టిన వీపీఆర్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనమ్మ, టీడీపీ నేతలు సుగుణమ్మ, ఎస్‌కే నాసిర్, శ్రీనివాసులు నాయుడు, రమేష్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



## రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త –విద్య** నగరంలోని స్థానిక రెడ్‌క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో గురువారం ఎమ్మెల్సీ పర్వతరెడ్డిచంద్రశేఖ ర్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్, ఎమ్మెల్సీ తనయుడు పర్వతరెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డి పాల్గొని సెంటర్‌లోని చిన్నారుల మధ్య కేక్‌కట్‌చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చిన్నారుల మధ్యలో తన తండ్రి జన్మదిన వేడుకలను జరపుకోవటం సంతోషంగా ఉందన్నారు. ఆయన జన్మదినోత్సవం సందర్భంగా శుభా కాంక్షలు తెలుపుతూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. చిన్నారులకు అల్పాహారంపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి , పాల్గొన్నారు.

## బారాషాహిద్ దర్గా వద్ద భక్తులకు నారాయణ ఉచిత వైద్య శిబిరం ప్రారంభం





**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త** నెల్లూరులోని బారాషాహిద్ దర్గా వద్ద జరుగుతున్న ప్రసిద్ధ రొట్టెల పండుగ సందర్భంగా భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జూన్ 25 నుండి జూన్ 30, 2026 వరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. హరీష్ రావులపల్లి విచ్చేసి, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొట్టెల పండుగకు భారీ సంఖ్యలో వచ్చే భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో నారాయణ విద్యాసంస్థల ఫౌండర్ ఛైర్మన్, రాష్ట్ర మంత్రివర్యులు డా. పొంగూరు నారాయణ ఆదేశానుసారం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు, జనరల్ ఫిజీషియన్, చర్మ వైద్యులు, చెవి, ముక్కు, గొంతువైద్య నిపుణుల బృందం అందుబా టులో ఉంటారని, అవసరమైన వారికి ఉచితంగా ప్రాథమిక పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే అత్యవసర వైద్యసేవలు దయేరియా, వడదెబ్బ (హీట్ స్ట్రోక్) వంటి సమస్యలకు శిబిరంలోనే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, చికిత్సలు అందిస్తారని, ఒకవేళ హాస్పిటల్‌కు వెళ్లాల్సిన అవసరం ఉంటే నారాయణ హాస్పిటల్ అంబులెన్స్‌లోనే నారాయణ మెడికల్ కాలేజ్ హాస్పిటల్‌కు తీసుకురావడం జరుగుతుందని స్పష్టం చేశారు. దర్గా భక్తుల కొరకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో ఉచితంగా చికిత్సలు అందించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఏజీఎం ఎ.సి శేఖర్‌రెడ్డి, వివిధ విభాగాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి జూలై 2 వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు



**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త – వైద్యం:** విద్యుత్ భద్రతా వారోత్సవాలను ఈ నెల26 నుండి జూలై 2వరకు జిల్లా వ్యాప్తంగా సామర్థం, నిబంధనల అమలు, జాగ్రత్త, విద్యుత్ భద్రతను నిశ్చయించడం అనే నినాదంతో నిర్వహించనున్నట్లు కె.రాఘ వేంద్రం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై వినియోగదారుల్లో అవగాహన పెంపొందించడం, ప్రమాదాలను తగ్గించడం ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యమని చెప్పారు. జిల్లాలోని అన్ని డివిజన్ లలో వివిధ అవగాహన కార్యక్రమాలు చేబడతామని, ప్రతి ఉద్యోగి ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. ఈ ఏడాది ప్రభుత్వం మూడు ముఖ్య అంశాలను ప్రధానంగా తీసుకుని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో సామర్థ్యం పరంగా విద్యుత్ పనులు చేసే ప్రతి ఒక్కరికీ అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు, శిక్షణను పెంపొందించడం, నిబంధనల అమలు పరంగా విద్యుత్ భద్రతా చట్టాలు, నిబంధనలు, వర్క్ పర్మిట్లు, ప్రమాణాలను ఖచ్చితంగా పాటించడం, పాటించాల్సిన జాగ్రత్తల పరంగా పని ప్రదేశాల్లో నిరంతర అప్రమత్తత, ప్రమాదాల అంచనా, సురక్షితమైన ప్రవర్తనను ప్రోత్సహించడం వంటి అంశాలు, వేసవికాలంలో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వంటి విద్యుత్ గృహోపకరణాల వినియోగం అధికమవుతున్న నేపథ్యంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఎస్.ఈ హెచ్చరించారు. ఇటువంటి ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలకు ప్రధాన కారణాలు తక్కువ నాణ్యత గల లేదా తక్కువ గేజ్ విద్యుత్ వైర్ల వినియోగం, లోడుకు మించి విద్యుత్ పరికరాలను వినియోగించడం, తగిన రేటింగ్ లేని ఎంసీబీలు, ఎంసిసిబీలు ఉపయోగించడం, ఎర్తింగ్ సదుపాయం లేకపోవడం లేదా నిర్వహణ సరిగా చేయకపోవడం, పాత విద్యుత్ వైరింగ్‌ను మార్చకపోవడం, తడి చేతులతో స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయడం, దెబ్బతిన్న లేదా అతుకులు వేసిన తీగలను కొనసాగించి వాడటం వంటివి ప్రధాన కారణాలు అన్నారు. అందువల్ల విద్యుత్ వినియోగదారులు ఏసీలు, ఇతర విద్యుత్ పరికరాలకు క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయించాలని సూచించారు. అలాగే తగిన సామర్థం ఉన్న నాణ్యమైన వైర్లు మాత్రమే ఉపయోగించాలని, ప్రతి ఇల్లు, షాపు, ఆఫీసులో సరైన ఎంసీబీలు, ఈఎల్‌సీబీలు ఏర్పాటు చేసుకోవాలని, 20 సంవత్సరాలు దాటిన వైరింగ్‌ను తప్పనిసరిగా పరీక్షించాలని, 25 సంవత్సరాలు దాటిన వైరింగ్‌ను తప్పనిసరిగా మార్చాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటిలో సరైన ఎర్తింగ్ పిట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన, లైసెన్స్ ఉన్న ఎలక్ట్రిషియన్‌లతో మాత్రమే పనులు చేయించాలన్నారు. ఇంటి, షాపు, కార్యాలయాల్లో నాణ్యమైన విద్యుత్ పరికరాలు మాత్రమే వినియోగించి, సరైన జాగ్రత్తలు పాటిస్తే విద్యుత్ అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఈ కె. రాఘవేంద్రం తెలిపారు. అదేవిధంగా ప్రజలు విద్యుత్ భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అంగరంగ వైభవంగా కల్యాణోత్సవం



**వింజమూరు, జూన్ 25, ప్రభాతవార్త** వింజమూరు పట్టణంలోని ఎస్టీకాలనీలో శ్రీ కోదండ రామస్వామి వార్షిక సంవత్సర వేడుకలను ధర్మకర్త మల్లిక రామారావు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అంకురార్పణతో వేడుకలు ప్రారంభమయ్యాయి. రెండో రోజు బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మూడవ రోజు గురువారం గ్రామ సభ్యుల ఆధ్వర్యంలో తలంబ్రాల కార్యక్రమం, స్వామివారి కల్యాణోత్సవం కన్నులపండువగా జరిగింది. గురువారం ఉదయాన్నే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు స్వామివారిని అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ వేదిక వద్దకి తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో కల్యాణోత్సవం నిర్వహించారు. ఉభయకర్తలుగా కాలనీవాసులు వ్యవహరించారు. కళ్యాణోత్సవం అనంతరం వసంతోత్సవం, గ్రామోత్సవం నిర్వహించారు. మీనాక్షి, అంజయ్య సాలమ్మ, మాల్యాద్రి, కమిటీ సభ్యులు వెంగళరావు, శివకుమార్, శీను, గ్రామపెద్దలు సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, జూన్ 25 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికి విదిలేసి ఎటువంటి పథకాలను అమలు చేయకుండా కనీస మద్దతు ధర కూడ కల్పించకుండా నిలువునా మోసం చేసిందని వైసిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధనే లక్ష్యంగా జిల్లా వైసిపి ఆధ్వర్యంలో వైసిపి ఆధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సోమశిల ప్రాజెక్టును ముఖ్య పార్టీ నాయకులు సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనలోనే రైతుల సంక్షేమం కోసం పనిచేయడం జరిగిందన్నారు. వైకాపా హయాంలో రైతులకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందన్నారు. రైతు భరోసాను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందంటూ కూటమి ప్రభుత్వం ఏమాత్రం రైతులను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. కూటమి పెద్దల అండదండలతో అనుచర గణం రైతులకు సకాలంలో యూరియా అందకుండా చేసి వాటిని బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ రైతులకు అన్యాయం చేస్తుందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం వైకాపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు సకాలంలో సాగునీరు, గిట్టుబాటు ధరలు కల్పించపోయినా ఎన్నికల హామీ మేరకు రైతు భరోసా అందించకపోయినా వైసిపి రైతుల పక్షాన నిలబడి పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తున్నామన్నారు. రైతుల హక్కుల కోసం కూటమి ప్రభుత్వాన్ని నిలదీసేందుకు పార్టీ శ్రేణులు, రైతులు సిద్దం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.

## చలో సోమశిల విజయవంతం

### - ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు, జూన్ 25, ప్రభాతవార్త – వైద్యం** రాయలసీమ ఎత్తిపోతల పథకం సాధన ధ్యేయంగా నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చలో సోమశిల కార్యక్రమం విజయవంతం అయిందని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ ఏర్పాటు సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి అయిన తాను హాజరై సోమశిల ప్రాజెక్టును సందర్శించామన్నారు. సోమశిల ప్రాజెక్టు దుస్థితి పట్ల నేతలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా సోమశిల ప్రాజెక్టును గాలికొదిలేసిందన్నారు. ప్రాజెక్ట్ పూర్తిగా దెబ్బతిని అద్వాన స్థితిలోకి మారినా ప్రభుత్వంలో చలనం లేకుండా పోయిందన్నారు. ఈ ప్రాంత రైతాంగ సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. మరో పక్క రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు నాయుడు తెలంగాణకి దాసోహం అయ్యి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు నాయుడు తన స్వార్థ రాజకీయాల కోసం వాడుకున్నారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతాడని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని బేషిగ్గగా తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.